


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 5 సెప్టెంబర్ 2025

పేజీలు 10


## లాఠీ పదోన్నతి అధోగతిలో..

ప్రమోషన్ రాని సిఐలు విఆర్ఎస్ బాట??

వివరాలు 8లో..




## శ్యామ్ గోబెల్స్ పబ్లిసిటీ..

5లో..

ఏంటి నీ బరితెగింపు.. ఆధార పూరిత కథనాలతో మీ నిజస్వరూపాన్ని నిగ్గు తేలుస్తాం.. జస్ట్ వెయిట్..







రామిరెడ్డి రాయలసీమ విద్యా సంస్థల వారి

SREE RAMA ENGINEERING COLLEGE-SRET

(AUTONOMOUS)



Sri. M.RAMI REDDY, M.A., H.D.C. Chairman

(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Ananthapuramu) - Recognised under Section 2(F) of the UGC Act, 1956

ACCREDITED BY NAAC WITH Grade 'A'

Rami Reddy Nagar, Karakambadi Road, Tirupati - 517507 |

Ph: 99634 66669, 97045 66669 | www.sreerama.ac.in | Email: info@sreerama.ac.in

A/C HOSTEL FACILITY FOR GIRLS WITHIN CAMPUS

COUNSELLING CODE:EAPCET/ECET/ ICET / PGECET

SRET

COURSES OFFERED

B.Tech Courses

- CE - Civil Engineering
- EEE - Electrical & Electronics Engineering
- ME - Mechanical Engineering
- ECE - Electronics & Communication Engineering
- CSE - Computer Science Engineering
- AI&DS - Artificial Intelligence & Data Science
- AI&ML - Artificial Intelligence & Machine Learning


M.Tech Courses

- SE - Structural Engineering
- ES - Embedded Systems
- VLSID - VLSI Design
- CSE - Computer Science & Engineering
- MBA - Master of Business Administration

Salient Features : Highly Qualified & Experienced Faculty; Fully Equipped Laboratory; Ragging Free Campus; Hygienic Canteen & Lush Green Campus; A/c Hostel Facility for Girls within the campus; 80% of the Eligible Students are getting jobs; Campus under CCTV Surveillance; Each Classroom with LCD Projector for blended / hybrid learning; Bus Facility from Srikalahasthi, Kodur, Chandragiri, Venkatagiri

sreeramaengineeringcollege

SRI MANNEM RAMI REDDY, Chairman M.A, H.D.C. | M.ARAVIND KUMAR REDDY, DIRECTOR & JOINT SECRETARY B.E., M.Tech., MBA (London) | M.RAMASUBBA REDDY, SECRETARY B.E., MBA (London)

# ఘనంగా రెస్కో చైర్మెన్‌గా ప్రతాప్ ప్రమాణస్వీకారం

- వేలాదిగా తరలి వచ్చిన టీడీపీ శ్రేణులు,అభిమానులు..
- ఈ పదవీ రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు.
- నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం.
- రెస్కో చైర్మన్ వీ.జీ ప్రతాప్ కుమార్

ప్రమాణస్వీకారం చేస్తున్న వీజీ. ప్రతాప్‌కుమార్

**కుప్పం,మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ రెస్కో పాలకవర్గం పదవీ ప్రమాణ స్వీకారం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది.మొదటగా కుప్పం చెరువు కట్ట పై నుండి అశేష జనం మధ్య డప్పు వాయధ్యాలు, కోలాట్ల మధ్య ర్యాలీగా వచ్చి



కుప్పం గ్రామదేవత శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుప్పం బస్టాండ్ కూడలిలో అన్న ఎన్టీఆర్ విగ్రహం ఎదురుగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. రెస్కో ఎండి సోమశేఖర్ నూతన పాలకవర్గం చే పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. మొదటిగా రెస్కో పాలకవర్గం చైర్మన్ గా వి.జీ.ప్రతాప్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు.వైస్ చైర్మన్ గా విశ్వనాథ్ ప్రమాణం చేశారు. పాలకవర్గ డైరెక్టర్లుగా ఆర్ముగం, శివ, తులసినాథ్, మురళి, హరోహరన్, అనసూయ, బసవరాజు, విజయ్ కుమార్, ముని వెంకటప్ప, బాలగంగాధర్, అమీర్ భాష, పి.సతీష్, చలపతి లు పదవీ ప్రమాణం చేశారు. ఈ పాలకవర్గంలో భారతీయ జనతా పార్టీ తరపున కుప్పం మిగతా 2లో..




- కమీషన్లు మేము ఇవ్వలేం బాబోయ్
- కష్టం మాది .. కాసులు మీకా ?
- భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.
- రిజిస్ట్రేషన్ కంటే అగ్రిమెంటే చాలు
- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అంటేనే హడలుతున్న జనం
- తిరుపతి జిల్లాలో ఇదే తంతు!
- ప్రభుత్వానికి నష్టం చేకూరుస్తున్న అధికారులు
- జిల్లా అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు....?
- జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ జరిపించాలి

# రిజిస్ట్రేషన్లు వద్దు.. అగ్రిమెంట్లే ముద్దు..?

2లో..

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లాలో ప్లాట్లు, ఇళ్లు, భవనాలు, భూముల విలువ రోజు రోజు కు పెరిపోతున్నాయి, దీన్ని దృష్టిలో పెట్టుకొని ఆస్తులు కొనుగోలు విషయంలో చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్లు తప్పనిసరిగా చేసుకోవాలి. అయితే రిజిస్ట్రేషన్ చేసే అధికారులకు కమీషన్లు ఇచ్చుకోలేక కొనుగోలుదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామీణ ప్రజలయితే రిజిస్ట్రేషన్లు వద్దు.. అగ్రిమెంట్లే ముద్దు అనే విధంగా ఈ అజెండాను ఎంచుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరుల్లో రిజిస్ట్రేషన్, స్టాంపులు శాఖ ఒకటి కొనుగోలుదారులు ఈ శాఖకు చలానా రూపంలో మార్కెట్ విలువ ప్రకారం స్టాంప్ డ్యూటీ చెల్లించి రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు సిద్ధం అవుతున్నప్పటికీ కొంతమంది అధికారులు మాత్రమే లంచాలు డిమాండ్ చేస్తుండగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటేనే ప్రజలు భయపడి పోతున్నారు. మార్కెట్ విలువ ప్రకారం 7.5 స్టాంప్ డ్యూటీ చెల్లించాలి. అంటే లక్ష రూపాయలకు 7500 రూపాయలు చలానా తీసుకోవాలి. ఎంతో కష్టపడి భూములు కొనుగోలు చేసుకుంటున్నా రిజిస్ట్రేషన్ చేసుకునే వారి పట్ల అధికారులు జలగల్లా పట్టిపీడిస్తున్నారు. మీడియాలో కథనాలు వస్తుంటే సమాధానం చెప్పాల్సిన అధికారులు మీడియా వ్యవస్థను తప్పుబడుతున్నారు.

# ఘనంగా రెస్కో చైర్మన్ ప్రతాప్ ప్రమాణస్వీకారం

మొదటిపేజీ తరువాయి



నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ తులసి నాథ్ డైరెక్టర్ గా నియమితులయ్యారు. అలాగే జనసేన పార్టీ తరపున గుడిపల్లి మండల జనసేన పార్టీ ఇంచార్జ్ అమీర్ భాష లు నియమితులయ్యారు.

**కుప్పం ముద్దుబిడ్డ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి..**

కుప్పం ప్రజల ఆరాధ్య దైవం నారా చంద్రబాబు నాయుడు, శ్రీ మతి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, సిబిఎన్ వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ సహకారంతో నేడు కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంఘం నూతన పాలకవర్గం అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

**నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యం:**

కుప్పం నియోజకవర్గ ప్రజలకు ప్రజలకు ఎటువంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని రెస్కో చైర్మన్ ప్రతాప్ అన్నారు.పట్టణ, గ్రామాలలోని రైతులకు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు ప్రభుత్వం కోట్ల రూపాయల వ్యయం చేస్తుందని అన్నారు.విద్యుత్ సరఫరాలో ఎక్కడా లోటు రానిచ్చే పరిస్థితి లేదని, ప్రజల సహకారంతో అన్ని సమస్యలను అధిగమిస్తూ ప్రజామోద యోగ్యమైన కరెంటును అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు ఎక్కడ ఏ సమస్య ఉన్నా, వచ్చినా తమ దృష్టికి తెస్తే వెంటనే పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు.

**పదవీ ప్రమాణస్వీకారంకు తరలి వచ్చిన జనంకు ధన్యవాదాలు :**

గురువారం రెస్కో నూతన పాలకవర్గ పదవీ ప్రమాణ స్వీకారం సందర్భంగా కుప్పం, గుడుపల్లి,శాంతిపురం రామకుప్పం నాలుగు మండలాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన అశేష జనంకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, జనసేన పార్టీ, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు, అభిమానులకు, కార్యకర్తలకు రెస్కో చైర్మన్ వి.జి. ప్రతాప్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, మదనపల్లి పలమనేరు కుప్పం అభివృద్ధి మండలి చైర్మన్ డాక్టర్ బి.ఆర్. సురేష్ బాబు, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ జి.ఎం రాజు, టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం, కుప్పం మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, గుడిపల్లి మండలం పార్టీ అధ్యక్షులు బాబు, శాంతిపురం మండలం పార్టీ అధ్యక్షులు విశ్వనాథ్ నాయుడు, రామకుప్పం మండలం పార్టీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, శాంతిపురం క్లస్టర్ ఇంచార్జి చంద్ర శేఖర్, చాంద్ ప్రిన్స్, భార్గవ్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాస్‌పోర్ట్ పోయింది సమాచారం ఇవ్వండి

**- బాధిత మహిళ పొన్ని ఆవేదన**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** తమ పాస్ పోర్ట్ తప్పిపోయిందని ఎవరికైనా దొరికితే సమాచారం ఇవ్వాలని చిత్తూరు నగరానికి చెందిన పొన్ని కోరారు. గురువారం ఆమె మీడియా తో మాట్లాడుతూ చిత్తూరు నగరం లోని మిట్టూరులో రెడ్ క్రాస్ వీధిలో స్థానిక ప్రెస్ క్లబ్ సమీపంలో నివాసం ఉంటున్న తండ్రి వేలు ఎస్టీ కులానికి చెందిన వారని తెలిపారు. తనను చెన్నైకి చెందిన వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారని తనకు ఇద్దరు కుమార్తెలు కలరన్నారు. అయితే భార్య భర్తల మధ్య మనస్పర్ధలు రావడంతో చిత్తూరులో తమ అమ్మానాన్న వద్ద నివసిస్తున్నానని తెలిపారు. అయితే 2017లో విదేశాలకు వెళ్లడానికి పాస్‌పోర్ట్ తీసుకున్నానన్నారు. అయితే ఇటీవల కాలంలో తమ తండ్రి మరణించడంతో ఇంటి నుంచి వేరే ఇంటికి నివాసం మార్చామని తెలిపారు. ఈ క్రమంలో ఇంటిలో గల వస్తువులను తరలిస్తున్న సందర్భంలో పాస్ పోర్ట్ మిస్సయిందని తెలిపారు. తమ పాస్ పోర్ట్ (పొన్ని, -నెంబర్ ఎం. ఏ 106025 1181317) ఎవరికైనా దొరికితే పోలీస్ స్టేషన్ నందు గాని తమకు గాని సమాచారం ఇవ్వగలరని తెలిపారు. చిరునామా పొన్ని , తండ్రి వి. వేలు, రెడ్ క్రాస్ స్ట్రీట్, మిట్టూరు, చిత్తూరు. సెల్ నెంబర్ 8522 030687 ఫోన్ నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు.

## దూకుడు పెంచుతున్న రాష్ట్ర ఎన్నికల కమిషన్

**శాంతిపురం, మేజర్‌న్యూస్:**

ఇప్పటికేగ్రామపంచాయితీఎన్నికలకు సంబంధించిన ప్రక్రియను పూర్తిచేయాలని పంచాయతీ రాజ్ శాఖకు లేఖ రాసిన విషయం తెలిసిందే. ఇక నేడు లేదా రేపు నగరపాలక సంస్థలకు సంబంధించిన ఎన్నికల ప్రక్రియపై కూడా లేఖ రాసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ పరిణామంతో కార్పొరేటర్ స్థానా లు ఆశిస్తున్న అభ్యర్థుల గుండెల్లో గుబులు మొదలైంది. సీటు ఎవరికీ దక్కుతుందో అన్న ఉత్కంఠతో ఆశావాదులు ఎదురుచూస్తున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో మాత్రం కొంత భయం వదలడం లేదు. వైకాపా గుర్తుపై గెలిచి ఎన్నికల తర్వాత కండువాలు మార్చుకున్న కార్పొరేటర్లకు ప్రజాప్రతి నిధులు అభయం ఇవ్వడం వల్ల సీట్లు మళ్లీ వారికే దక్కుతాయేమోనన్న భయం తెలుగు తమ్ముళ్లలో కనిపిస్తోంది. అయితే కొందరు సీనియర్ తెలుగుదేశం నా యకులు మాత్రం ఎన్నికల తర్వాత పార్టీ ఫిరా యించిన కార్పొరేటర్లను కరివేపా కులా వాడుకుని వదిలేస్తాం, ఈసారి సీటు మీకే దక్కు తుంది" అంటూ పార్టీ కార్యకర్తలకు ధైర్యం చెబుతున్నారు.



# రిజిస్ట్రేషన్లు వద్దు.. అగ్రిమెంట్లే ముద్దు..?

కొన్ని దశాబ్దాల క్రితం డబ్బు చలామణి తక్కువగా ఉన్న రోజుల్లో రిజిస్ట్రేషన్లు భారంగా భావించిన పలువురు అగ్రిమెంట్ల మీదనే పొలాలను కొనుగోలు చేసే వారు . వారి పొలాలన్నీ రికార్డుల్లో బైనామా భూములుగా పేర్కొనబడి ఉన్నాయి. సదరు బైనామా భూములను పక్కాగా పట్టా భూములుగా తయారు చేసేందుకు ప్రభుత్వాలు ఇటీవల అవకాశాలు కల్పిస్తున్నాయి. అందుకు సంబంధించి పలు వివాదాలు కూడా భూ సమస్యల రూపంలో ప్రభుత్వం ముందుకు వస్తూనే ఉన్నాయి. అయితే తిరుపతి జిల్లాలో కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల తీరుతో మరలా ఆస్తులకు సంబంధించి రిజిస్ట్రేషన్ కంటే అగ్రిమెంటే చాలు అనేవిధంగా కొనుగోలు దారులు ఒక నిర్ధారణకు వస్తున్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం వెళ్లాలంటే భయపడి పోతున్నారు. దోపిడీ వ్యవస్థకు వేదికగా కార్యాలయం తయారయింది. ఇళ్లస్థలాలు, చిన్నపాటి గృహాలు, స్వల్ప మేరకు పొలాలు కొనుగోలు చేసుకునేవారు అగ్రిమెంట్ వైపు ఆసక్తి చూపుతున్నారు. కొంతమంది అధికారుల లంచాల మత్తుకు జనం బలవుతున్నారు. రిజిస్ట్రేషన్ పరిధిలో ఉన్నటువంటి ఆయా మండలాల ప్రజలు కొనుగోలు చేసుకుంటూ రిజిస్ట్రేషన్ వద్దురా బాబు అంటూ అగ్రిమెంట్లకు చేయించుకుని ఇళ్ళకి వెళ్తున్నారు. కార్యాలయంలో రిజిస్ట్రేషన్లకు అడుగుపెడితే చలానా కట్టే విషయం ఎలా ఉన్నా మాకు ఇచ్చే లంచం ఎంత అనే విధం గా అధికారులు కొంతమంది ఉన్నారని జనం ఆరోపిస్తున్నారు. అగ్రిమెంటు కార్యకలాపాలతో డాక్యుమెంట్ రైటర్లు రిజిస్టార్ కార్యాలయాలు కళకళలాడుతున్నాయి. రిజిస్ట్రేషన్, స్టాంపులు శాఖలో ఉన్నటువంటి కొంతమంది అధికారుల అవినీతి వల్ల ప్రభుత్వానికి నష్టం చేకూరుతూ ఉంది. రేణిగుంట, శ్రీకాళహస్తి పారిశ్రామిక ప్రాంతం రిజిస్ట్రేషన్లు సక్రమంగా జరిగితేనే రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయ మార్గాలు అధికంగా వస్తాయి. ఎకరా పొలం రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే వేల రూపాయలు లంచం అడుగు తున్నారన్న విమర్శలు ప్రజల్లో బలంగా వినిపిస్తున్నాయి. కొంతమంది అధికారులు మాత్రమే అవినీతికి పాల్పడుతున్నారు. తక్కువ ఖర్చుతో అగ్రిమెంట్లు ప్రక్రియ ముగిస్తూ ఉండడం వల్ల కొనుగోలుదారులు దీన్ని ఎంచుకుంటున్నారు.

**జిల్లాస్థాయి ఉన్నతాధికారులు ఏం చేస్తున్నారు?**

ఉన్నతాధికారులు ఏం చేస్తున్నారని జనం ప్రశ్నిస్తున్నారు. ఈ శాఖలో పనిచేస్తున్న కొంతమంది అధికారులపై అవినీతి, ఆరోపణలు బయటకు వినిపిస్తున్నప్పటికీ మీడియా లో వస్తున్నా విచారణ చేయవలసిన అధికారులు మౌనం ఎందుకు వహిస్తున్నారో అర్థం కావడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. వాస్తవానికి కార్యాలయంలో అవినీతి అక్రమాలు జరుగుతూనే ఉన్నాయి. ఇది నూటికి నూరుపాళ్ళు సత్యంగా చెప్పాలి. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టి వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపిస్తే అనేక అవకతవకలు బయటపడతాయని ప్రజలు అంటున్నారు.

## పి4 విధానం తో పేదరిక నిర్మూలన దిశగా ప్రభుత్వం అడుగులు

**- తడ ఎంపీడీవో శేఖర్ నాయక్ వెల్లడి**



**తడ, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పి4 ( పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్షిప్) విధానం ద్వారా రాష్ట్రంలోని పేదలను గుర్తించి పేదరిక నిర్మూలన, ఉపాధి అవకాశాలు, ఆర్థిక సహాయం ద్వారా ఆర్థిక అసమానతలను తొలగించడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని ఎంపీడీవో తెలియజేశారు. తడ మండలంలో 1840 బంగారు కుటుంబాలను గ్రామ సభల ద్వారా గుర్తించామని తెలిపారు. పి 4 విధానంలో గుర్తించిన కుటుంబాల జాబితాలు సచివాలయంలో ఉంచడం జరుగుతుందని, గతంలో చేసిన సర్వేలు పొరపాటు ఉన్నట్లయితే వాటిని గ్రామ సభలలో సరిచేసుకోవచ్చు అని తెలిపారు. తడ మండలంలో 4 కోట్ల 76 లక్షల సిసి రోడ్స్ వేశామని, 31 పశువుల తొట్లు కట్టారని, ప్రతినెల 5901 పింఛన్లకు గాను 2 కోట్ల 52 లక్షల 78 వేలు ఇస్తున్నామని ఎంపీడీవో శేఖర్ నాయక్ తెలిపారు.

## అక్రమంగా ఫిల్టర్ ఇసుక తయారీ.. తమిళనాడుకు తరలింపు

**ఆగని కృత్రిమ ఇసుక దందా.. అధికారులకు పట్టింపు కరవు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** ఇసుక మాఫియా కుంటలు, వాగులను కబళిస్తున్నారు.మట్టిని వడగట్టి ఇసుకను తయారు చేస్తున్నారు. అధికారుల కళ్లు కప్పి అక్రమ దందాతో సొమ్ము చేసుకుంటున్నారు. కుప్పం మండల పరిధిలోని పెద్దబంగారునత్తం పంచాయతీ పరిధిలో అక్రమార్కుల ఇసుక దాహం ఆగడం లేదు..మట్టి నుంచి ఇసుక తీసి వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు.తమిళనాడుకు సైతం తరలిస్తూ వ్యాపారాన్నీ కొనసాగిస్తున్నారు.కృత్రిమ ఇసుక తయారీ ఎక్కువగా కుప్పం పట్టణంలోనే సాగుతోంది. మండల పరిధిలో ఫిల్టర్ ఇసుక కేంద్రాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి.వీటి నిర్వాహకులు రాత్రి, పగలు అని తేడా లేకుండా అన్ని వేళల్లో ఇసుకను తరలిస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారం యథేచ్ఛగా కొనసాగుతున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టుగా వ్యవ హరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇసుక మాఫియా చెరువులు, కుంటలు, వాగుల్లో మోటార్లతో మట్టిని కడిగి ఫిల్టర్ ఇసుకను తయారు చేసి అక్రమార్కులు అమ్ముకుంటున్న అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇసుక వ్యాపారుల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. మండలంలో జోరుగా సాగుతున్న అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తుండటంతో పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కుంటలు, వాగుల్లో అక్రమంగా ఫిల్టర్ ఇసుకను తయారు చేస్తున్న వారి ఆగడాలను సంబంధిత అధికారులు అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

## నేడు జడ్పీ మీటింగ్‌హాల్ నందు గురుపూజోత్సవం

**- 70 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** మాజీ రాష్ట్ర పతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో గల జడ్పీ మీటింగ్ హాల్ నందు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా గురు పూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించను న్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబరు 5 వ తేదీ శుక్రవారం ఉదయం 09.00 గంటలకు కార్యక్రమం ప్రారంభమ వుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన 70 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించనున్నట్లు తెలిపారు.

# రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**గూడూరు, మేజర్ న్యూస్** నియోజకవర్గంలో పలు మండలాల్లో నెలకొనీ ఉన్న సమస్యలను పరిష్కరించాలని జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరుజిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్ర శేఖర్ రావ్ గూడూరు శాసనసభ్యులు పాసిం సునీల్ కుమార్ కు విన్నవించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం జనసేన పార్టీ నాయకులు రెవిన్యూ సమస్యలపై పలు అర్జీలు అందచేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హాయంలో భూ సర్వేల పేరుతో భూకబ్జాలు చేసి రెవెన్యూ రికార్డులు తారుమారూ చేసిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని కోరారు. రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై అర్జీలు ఇచ్చినా నేటికి కొన్ని సమస్యలు పరిష్కారం కాలేదని తెలియచేశారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే సునీల్ కుమార్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఆదేశించేయడంతో పాటు కూటమి ప్రభుత్వ హయాంలో ఎక్కడ అవినీతి జరగడానికి తావు లేదని తెలియజేశారు గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను సరిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన భాస్కర్ , నాగార్జున,కార్తీక్, నవీన్, సునీల్, రవి, శ్రీను, తాడి పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు శరత్ చంద్రారెడ్డి



**చిట్టమూరు మేజర్ న్యూస్** భారతీయ జనతా పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి ఆదర్శప్రాయుడని పలువురు కొనియాడారు. శరత్ రెడ్డి జన్మదిన సందర్భంగా భాజపా అభిమానులు, నాయకులు, కార్యకర్తలు భారీ కేకును కట్ చేసి పంచిపెట్టి,పుట్టినరోజు సంబరాలు జరుపుకున్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండడం, ఉన్నంతలో సమాజానికి, సామాన్యులకు అందుబాటులో సేవలందిస్తున్నారన్నారు. క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా, భారతీయ జనతా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంలో ఆయన నిర్మాణాత్మక పని తీరుపై ప్రశంసించారు. రాజకీయాలలో ఆటుపోట్లకు గురైనా, మొక్కవోని దీక్షతో భాజపా పటిష్టతలో క్రియాశీలకంగా పని చేస్తున్న శరత్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆయురారోగ్యాలతో ఉండాలని పలువురు ఆకాంక్షించారు. భాజపా మండల యువ నాయకులు అంజూరు అంకయ్య శరత్ రెడ్డిపై అభిమానాన్ని చాటుకుంటూ పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి,పూలమాలలు,శాలువాలతో సన్మానించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాకాడు ఏఎంసి డైరెక్టర్, ఒక జనసేన నాయకులు బసవనూరు భాస్కర్,ముద్దురెడ్డి వెంకటసుబ్బారెడ్డి,సుంకర రమణయ్య, పేట నరేష్ రెడ్డి, దువ్వూరు శ్రీ వర్ధన్ రెడ్డి, తదితరులు శరత్ రెడ్డిని సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

# జాతి భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే.. తంబిరెడ్డి మనోహర్ రెడ్డి

## టిఎంఆర్ లో ఘనంగా ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**చిట్టమూరు మేజర్ న్యూస్** జాతి భవిష్యత్తు తరగతి గదుల్లో తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని టిఎంఆర్ విద్యాసంస్థల అధినేత మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. టిఎంఆర్ ప్రైవేటు పాఠశాలలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. యాటా ఉత్తమ ఉపాధ్యాయులను గౌరవించుకునే ఆనవాయితీని కొనసాగిస్తూ ఉపాధ్యాయ వృత్తిలో విశేష సేవలు అందిచిన ఉపాధ్యాయులను సన్మోంచారు. టిఎంఆర్ ప్రైవేట్ పాఠశాలల్లో పని చేస్తున్న ఎల్లయ్య,రవి, సునీత ముగ్గురు ఉపాధ్యాయులను మనోహర్ రెడ్డి పూలమాలు, శాలువాలతో సన్మానించి,సత్కరించారు. ఉపాధ్యాయుల ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులు ఆలపించిన గీతాలు,సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ విజయలక్ష్మి ప్రిన్సిపాల్ రహంతుల్లా, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు. కరస్పాండెంట్ మనోహర్ రెడ్డి,డైరెక్టర్ విజయ లక్ష్మిలను ఉపాధ్యాయులు సన్మానించి, సత్కరించారు.

# కేవిబిపురం ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలు



**కేవీబిపురం, మేజర్‌న్యూస్:** కెవిబి పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు హెచ్ఎం కె సురేష్ గారి వారి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి-2 ఆర్ రవికుమార్ సమక్షంలో గురుపూజ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు మ్యూజికల్ చైర్, వాలీబాల్, షార్ట్ పుట్, క్రికెట్ వంటి క్రీడలు నిర్వహించడం జరిగింది. అనంతరం వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోవనూరు మేనేజర్ ఉమా శంకర్ , డిప్యూటీ మేనేజర్ చైతన్య కుమార్ వారు అదేవిధంగా వారి బృందం కూడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల మరియు కేజీబీవీ పాఠశాలలను పాఠశాలలను సందర్శించడం జరిగింది. ప్రతి ఉపాధ్యాయులకు పుష్ప కుచము ద్వారా ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ వారు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మాట్లాడుతూ విద్య అనేది చాలా గొప్పదైనది విద్యలేని జీవితం అంధకారం అవుతుందని అందువల్ల ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత స్థానాలకు వెళ్లాలని అలాగే గురువులను ఎల్లవేళలా గుర్తు పెట్టుకొని మన్నలను పొందాలని చెప్పడం జరిగింది.

# పేద విద్యార్థినికి ఎంఎల్ఏ ఆర్థిక సాయం



**గూడూరు మేజర్ న్యూస్** నీట్ పరీక్ష లో 3200 ర్యాంక్ తో ప్రభుత్వ వైద్య కళాశాలలో సీట్ సాధించిన బల్లవోలు గ్రామం దళిత కుటుంబానికి చెందిన ఇన్నమాల జనని ని క్యాంప్ కార్యాలయంలో ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ పేద కుటుంభంలో పుట్టి ఈ రోజు మెడికల్ సీట్ సాధించిన జనని అందరూ స్ఫూర్తిగా తీసుకుని చదవాలని అన్నారు. జనని ఇంకా ఎన్నో ఉన్నత చదువులు చదివికుని జీవితంలో మంచి ఉద్యోగం సంపాదించి వారి తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఆమెకు 10000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. స్థానిక నాయకులు కూడా ఆర్థిక సహాయం అందించడంపై అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుండాల లీలావతి, శ్రీనివాసులు, వినయ్ కుమార్ రెడ్డి, పద్మజ , వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి..కలెక్టర్




**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయ విస్తరణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు గురవారం సాయంత్రం స్థానిక కల్లెక్టరేట్ సమావేశ మందిరంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రకృతి వ్యవసాయ విస్తరణలో భాగంగా వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయ తోడ్పాటుకు నేషనల్ మిషన్ ఫర్ నేచరల్ ఫామింగ్ (ఎన్ ఎఫ్ ఎన్ ఎం) కింద కొత్త గ్రామాల ఎంపిక చేయడం జరిగింది అని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 291 గ్రామం సంఘాలలో ప్రకృతి వ్యవసాయం జరుగుతుండగా ఎన్ ఎఫ్ ఎన్ ఎం క్రింద 726 పంచాయితీలను ఎంపిక చేసామని అన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న పాత గ్రామాలను కొత్త గ్రామాలను కలుపుతూ 300 క్లస్టర్స్ గా ఎంపిక అయిందన్నారు. ఈ పంచాయతీలలో ఒక పంచాయితీకి 125 మంది రైతులు 50 హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్నటువంటి రైతులతో ప్రకృతి వ్యవసాయ విధానాలు పిఎండిఎస్, ఏటీఎం,ఏ మోడల్స్ పై ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పశుసంవర్ధక శాఖలో భాగంగా నవధాన్యాల సాగు (పిఎండిఎస్) వేయడం వల్ల భూమి సారవంతంగా ఏర్పడి ఎక్కువ దిగుబడి వస్తుందని ఈ నవధాన్యాలను కట్ చేసి పశువులకు పశు గ్రాసంగా ఉపయోగించడం వల్ల పశువులలో రోగ నిరోధక శక్తి పెరిగి పశువులు ఆరోగ్యంగా ఉండి పాల ఉత్పత్తి పెరిగి పాలల్లో వెన్న శాతం కూడా పెరుగుతుందని రైతులు కలెక్టర్ కి వివరించడం జరిగింది. డ్వాక్రా మహిళా సంఘాల సమన్వయంతో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా పిఎండిఎస్ (మిశ్రమ పంట విధానం) ఏటీఎం మోడల్స్, ఇన్పుట్స్ కి కావాల్సినటువంటి ఆర్థిక సహాయాన్ని లోన్స్ రూపంలో రైతులకు అందించాలని సూచించారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించడానికి రసాయన ఎరువుల వాడకం తగ్గించి ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబించే విధంగా అందరూ అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.ప్రసాద్ రావు, డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామి రెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి రవి కుమార్, పిడి ఏపీఎంఐపి సతీష్, ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం, రైతులు పాల్గొన్నారు.

# టిసిఎల్ విజేతలకు ఎంఎల్ఏ బహుమతులు ప్రధానం




**గూడూరు, మేజర్ న్యూస్** గూడూరు నియోజకవర్గంలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో అల్లూరు ఆదిశేషారెడ్డి క్రీడా ప్రాంగణం నందు జరిగిన టీచర్స్ క్రికెట్ లీగ్ లో గెలుపొందిన వారికి ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ బహుమతులు ప్రధానం చేశారు. బుధవారం సాయంత్రం క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యుడు సునీల్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆట విడుపు లభిస్తుందని తెలిపారు. క్రీడలతో సమన్వయం, సయోధ్య ఏర్పడుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డాక్టర్ రమణయ్య, చంద్రశేఖర్, విజేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గూడూరులో ఐసిడిఎస్ పిడి ఆకస్మిక తనిఖీలు



**గూడూరు, మేజర్ న్యూస్** గూడూరు అర్బన్, చిల్లకూరు మండల పరిధిలోని పలు అంగనవాడి కేంద్రాలను ఐసిడిఎస్ పిడి వసంతబాయి అకస్మికంగా తనిఖీ చేశారు. గూడూరు అర్బన్ ఐసిడిఎస్ కార్యాలయం, బాలసదనం లలో పిడి ఆకస్మికంగా సందర్శించారు. చిల్లకూరు మండల పరిధిలోని ఈదలవారిపాళెం, బల్లవోలు, చింతవరం1 చేడిమాల లోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించి విద్యార్థులతో మాటా మంతి జరిపారు. అనంతరం గూడూరు పట్టణంలోని అర్బన్ ఐసిడిఎస్ కార్యాలయం, రెండో పట్టణంలో ఉన్న బాలసదనమును సందర్శించారు. బాలసదనములోని వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పిడి వెంట గూడూరు అర్బన్ ఐ సి డి ఎస్ సిడిపిఓ మెహబూబీ, నోడల్ ఆఫీసర్ వాసంతి, సూపర్ వైజర్లు రేణుకమ్మ, పద్మ, తదితరులు అంగన్వాడీ వర్కర్లు, సహాయకులు, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పవిత్రోత్సవ పూజలు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం యాగపుగ, యాగశాల గంధ పవిత్ర సమర్పణ, వినాయకునికి, చెంగల్వారాయ స్వామి, సూర్య భగవానుడు, స్వామి అమ్మవార్లకు పట్టు పవిత్రం సమర్పణ, వ్రతచరి ఉపచారములు, నైవేద్య, దీపారాధనలు, మంత్ర పుష్పం దేవస్థానం స్థానాచార్యులు స్వామినాథన్ గురుకుల్, దేవస్థానం ప్రధాన అర్చకులు కరుణాకరన్ గురుకుల్, సంబంధం గురుకుల్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఆలయ పరిరక్షకులు నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విధానాలను మున్సిపాలిటీల్లో సమర్థవంతంగా అమలు చేయాలి

### – జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** వివిధ మున్సిపాలిటీలలో శానిటేషన్ పనితీరుపై క్షేత్రస్థాయిలో మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షణ కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో శానిటేషన్ పనితీరుపై, విద్యుత్ దీపాల, రెవెన్యూ వసూళ్లు, తాగునీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కుప్పం, నగరి, పుంగనూరు, పలమనేరు, చిత్తూరు మున్సిపాలిటీలో ఉన్నాయని, మున్సిపాలిటీలలో శానిటేషన్ పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ మున్సిపాలిటీలలో శానిటేషన్‌కు, విద్యుత్ దీపాలం కరణకు పలమనేరు, పుంగనూరు మున్సిపాలిటీలకు టూరిజంశాఖ ఆధ్వర్యంలో పై రెండు మున్సిపాలిటీలో మౌలిక వసతులుకు కొంత నిధులు మంజూరు చేస్తారన్నారు. వివిధ మున్సిపాలిటీలలో ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమం ఎలా నిర్వహించుచున్నారో, వీధి లైట్లు ప్రస్తుతం ఎన్ని ఉన్నాయి, ఎన్ని మరమ్మత్తులు చేయాలి ఎన్ని లైట్లు కొనుగోలు చేశారు, ఎన్ని విద్యుత్ దీపాల అమర్చారు, వార్డు ప్రకారం నివేదికలు నాకు అందజేయాలని ఆదేశించారు, తడి చెత్త పొడి చెత్త తరలించడానికి అవసరమైన చోట్ల తోపుడుబండ్లను, ట్రాక్టర్లను, పుసర్ట్, ట్రాలీని అవసరమైన చోట్ల కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఆయా చెత్త సేకరణ డంపింగ్ యార్డ్ తరలిస్తున్నారు లేదా పరిశీలించాలని ఆదేశించారు. వివిధ మున్సిపాలిటీలలో ఎస్సీ ఎస్టీ కాలనీలో మున్సిపల్ కమిషనర్ సందర్శించాలని వారికి సురక్షతమైన తాగునీరు అందజేయాలని, అలాగే మున్సిపాలిటీ పాఠశాలల మరుగుదొడ్లు ఎలా ఉన్నాయో పరిశీలించాలని ఆదేశించారు, చిత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని సంజీవ్ గాంధీ నగర్ నందు ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ పరిశీలించాలి. పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో రాజీవ్ గాంధీ కాలనీ నందు కార్యక్రమాలు ఏవేవి చేపడుతున్నారు నాకు నివేదికల అందజేయాలని ఆదేశించారు. ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మున్సిపాలిటీ కమిషనర్ నరసింహ ప్రసాద్, పుంగనూరు మున్సిపాలిటీ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, పలమనేరు మున్సిపాలిటీ కమిషనర్ ఎన్వి రమణ రెడ్డి, నగిరి మున్సిపాలిటీ కమిషనర్ కృష్ణారెడ్డి, కుప్పం మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ - పంట నమోదును ఈ నెల 30 లోపు పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఈ-పంట నమోదు కార్యక్రమంను సెప్టెంబర్ 30 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్‌రావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామిరెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవి కుమార్ తో కలిసి డివిజన్, మండల వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సేవా కేంద్ర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ - పంట నమోదు కార్యక్రమం పై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఖరీఫ్ - 2025 సీజన్ కు గాను ఈ-పంట నమోదు కార్యక్రమం జూలై 15 వ తేదీ నుంచి ప్రారంభం అయిందన్నారు. ఈ సీజన్ లో పంట వేసిన, పంట వేయని అన్ని భూములను ఈ పంట యాప్ నందు నమోదు చేయాలని తెలిపారు. 13.48 లక్షల సర్వే నంబర్ లో ఉండే పంట వేసిన, వేయని భూములను సెప్టెంబర్ 30 లోపు రైతు సేవా కేంద్రాల్లో పని చేసే అధికారులు ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 1,72,000 సర్వే నెంబర్‌లోని భూములను సర్వే చేసి పంట నమోదు చేశారన్నారు. ప్రతి రైతు సేవా కేంద్రంలోని అధికారులు తమ పరిధిలోని రైతుల భూముల వివరాలను తప్పకుండా నమోదు అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ- పంట నమోదు కార్యక్రమం ను సీరియస్ గా తీసుకొని సెప్టెంబర్ 30 లోపు పూర్తి అయ్యేలా చూడాలన్నారు. జిల్లాలో చాలా గ్రామాలు ఈ- పంట నమోదు లో వెనుకబడి ఉన్నాయని శ్రద్ధ చూపాలన్నారు. డివిజన్, మండల వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసుకొని ఈ - పంట నమోదు కార్యక్రమంను వేగవంతం అయ్యేలా చూడాలన్నారు.

## పంచముఖి వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పెండ్లి మండపం వద్ద చెంబెడు 14 గ్రామాలు కైకాల కులస్తులు ఏర్పాటు చేసిన పంచ ముఖ విఘ్నేశ్వరుని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం కైకాల కుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా బొజ్జల సుధీర్ రెడ్డి కైకాల వారి సత్రంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి గురువారం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కైకాల కులస్తులకు మా కుటుంబంతో విడదీయరాని అనుబంధం కలిగి ఉన్నారన్నారు. కైకాల కుల సంఘం సభ్యులు వినతి మేరకు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం బోర్డు మెంబర్, కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్దకు మీ ప్రతిపాదన తీసుకెళ్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. చెంబెడు 14 గ్రామాలూ ప్రజలు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కైకాల కుల సంఘం అధ్యక్షుడు ఒబ్బు మధు, కమిటీ సభ్యులు, టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్, టిడిపి నాయకులు వెంకట ముని తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్వర్ణాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

### - బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్



**తిరుపతి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వర్ణాభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి వుందని, రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించబడిన తరుణం చరిత్రాత్మకమైన ఘట్టమని జల్లి మధు సూదన్ అన్నారు. ఈ నియామకం విజయదశమి 2025 నాటికి దేశంలోనే శక్తివంతమైన ఆర్గనైజింగ్ వ్యవస్థగా నిలిచిన రాష్ట్రీయ సేవా సంఘ్ 100 సంవత్సరాల శతదినోత్సవం జరుపుకుంటున్న సమయంలో రావడం తనకు గర్వంగా ఉందన్నారు. కేవలం ఒక ఆలోచనగా ప్రారంభమైన హిందూ సంఘటన ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి, నేడు భారతదేశ అధికారాన్ని శాసించే స్థాయికి ఎదగడం భారత చరిత్రలో విశిష్టమైన మార్పు అని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వం లో భారత్ అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలుస్తూ, పాకిస్తాన్%-%కాశ్మీర్ సమస్యలతో పాటు దేశ భవిష్యత్తు నిర్మాణంలోనూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోందన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ మధుకర్జి, జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, జాతీయ ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ సంతోషి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ దయాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ,జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, జిల్లా నాయకులు టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డికి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు నిషిదా రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ రాజు, ఇతర నాయకులు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలు, జిల్లా, మండల స్థాయి నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఎన్నో సమస్యలతో వెనకబడిన పరిస్థితిలో ఉంది. గత వైసిపి ప్రభుత్వ పాలన రాష్ట్రాన్ని మరింత వెనుకబాటుగా మార్చింది. ఈరోజు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమిష్టి కృషితో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తోంది. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ సహకారం వల్ల ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఎదగడానికి మార్గం సుగమమవుతోంది. ఇలాంటి సవాళ్లతో కూడిన సమయంలో తనకు అప్పగించిన ఈ బాధ్యతను ఛాలెంజ్‌గా స్వీకరిస్తున్నానన్నారు. ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా, ఎన్జీవోలు, కుల సంఘాలు, ప్రజా ప్రతినిధులు అందరి సూచనలు,సలహాలు, సహకారాలతో సమాజంలో సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానని జల్లి మధుసూదన్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో వీరితో పాటు గోపి, చంద్రశేఖర్, బాలాజీ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండరామస్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

### - రాళ్ళబూదుగూరును పర్యాటక కేంద్రంగా మారుస్తాం
### - ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** రాళ్ళబూదుగూరు లోని పురాతన శ్రీ కోదండ రామస్వామి దేవాలయం పునర్నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ వందల సంవత్సరాల దేవాలయంను పునః నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రూ.7.88 కోట్లు మంజూరు చేశారన్నారు. ఈ సందర్భంగా రాళ్ళబూదుగూరు పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్ని విదాల కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు అన్నారు. సంవత్సర కాలంలో పనులు పూర్తిచేసి సీఎం చేతుల మీదుగా కుంభాభిషేకం వేడుకలను నిర్వహిస్తామన్నారు. ఆలయ బ్రహ్మోత్సవ నిర్వహణకు గాను రూ.11 లక్షల చెక్కును ఆలయ ధర్మకర్త ప్రశాంత్కు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పీఎస్ మునిరత్నంలు అందించారు. అంతే కాకుండా రాళ్ళబూదుగూరును త్వరలోనే మండలంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆలయ నిర్మాణానికి ఇప్పుడు మంజూరు చేసిన నిధులే కాకుండా విడతల వారిగా నిధులు మంజూరు చేసి అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి ఒక పర్యాటక కేంద్రంగా మార్చుడం జరుగుతందన్నారు. మూడు రాష్ట్రల కూడలిలో రాళ్ళబూదుగూరు ఉంది కావున ఇక్కడికి పరిశ్రమలు తీసుక వచ్చి యువతకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే సరిహద్దులో ఒక పరిశ్రమను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో వందలాది మంది పనులు చేసుకుంటు జీవనం సాగిస్తున్నారన్నారు. రానున్న 2029 నాటికి రాళ్ళబూదుగూరు పర్యాటక కేంద్రంగా మారుతుందని తెలిపారు. ఇలా నియోజకవర్గంలోని ప్రధాన ఆలయాలను, చిన్నచిన్న గ్రామ దేవతల ఆలయాలను అభివృద్ధి పరచడానికి కోట్లాది రూపాయులు సీఎం మంజూరు చేశారన్నారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికి కుప్పం నియోజకవర్గ అభివృద్ధి ఎలాంటి లోటు లేకుండా వందలాది కోట్లు రూపాయులు మంజూరు చేస్తున్నారన్నారు. ఎంతో కష్టపడి రూ.3950 కోట్ల రూపాయులు ఖర్చు చేసి 738 కిలోమీటర్ల దూరం నుండి కుప్పం చివరన ఉన్న పరమసముద్రం చెరువుకు కృష్ణా జలాలను తీసుకువస్తే కొంత మంది వైసీపీ నేతలు, కార్యకర్తలు సోషియల్ మీడియాలో నీళ్లు నిలిచిపోయాయని ఇక రావని తప్పుడు ప్రచారం చేయడం సిగ్గు చేటన్నారు. ఇలాంటి వారికి ప్రజలే తగిన గునపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భాష్యం విశ్వనాద నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ నందిగం ఉదయకుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు విజయరామిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, రాళ్ళబూదుగూరు క్లస్టర్ ఇంచార్జి పీవీ నాగరాజు, ఏఎంసీ చైర్మన్ జిఎం రాజు, తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్ రవిచంద్రబాబు, రెస్కో, డైరెక్టరు బసవరాజు, యూనిట్ ఇంచార్జీలు ఆర్ ఎస్ మణి, గిరిధర్, పెద్దన్న, ఆంజనేయరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు శ్యామల, హరినాథరెడ్డి, రాళ్ళబూదుగూరు పంచాయతీ పార్టీ అధ్యక్షులు జయరాజ్, నేతలు కుమార్, మురళీ దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





# శ్యామ్ గోబెల్స్ పబ్లిసిటీ..




- పతాక శీర్షికన అబద్ధపు ప్రకటనలు సిగ్గుచేటు...
- మోసపూరిత ప్రాపగాండతో నిరుద్యోగులకు బురిడీ..
- దొంగ రాంకర్లను వెంటబెట్టుకొని హెూమ్ మినిస్టర్ అభినందిస్తున్నట్టు ఫోటోలా..?
- ఏంటి నీ బరితెగింపు.. ఆధారపూరిత కథనాలతో నిజ స్వరూపాన్ని నిగ్గు తేలుస్తాం..

**ఏంటి నీ బరితెగింపు.. ఆధార పూరిత కథనాలతో మీ నిజస్వరూపాన్ని నిగ్గు తేలుస్తాం.. జస్ట్ వెయిట్..**

శ్యామ్ ఏంటి నీ బరితెగింపు. గోబెల్స్ ప్రచారంతో నిరుద్యోగులను మోసం చేయడమే కాకుండా హెూం మినిస్టర్ నే బురిడీ కొట్టిస్తావా..? ప్రభుత్వం తరపున డిఎస్సి కోచింగ్ కూడా అక్రమ మార్గంలో పొంది ఏ విధంగా దొంగ అడ్మిషన్లు చూపుతూ బిల్లులు పొందినది పొందుతున్నది, ఈ ప్రోగ్రాం లో ఫెయిల్ ఎలా ర్యాంకులు చూపుతున్నది ఈ వ్యవహారం అంతా ఆధారపూరితంగా మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

**ఏపీ క్రైమ్ మేజర్ న్యూస్**




శ్యామ్ కోచింగ్ సెంటర్ చేసుకుంటున్న గోబెల్స్ పబ్లిసిటీ వారి చౌకబారు తెలివి తేటలను బహిర్గతం చేస్తోంది. రాష్ట్రంలో పేరెన్నికగన్న ఎన్నో అకాడమీలు కోచింగ్ సెంటర్లు ఉన్నాయి. అయితే వారెవ్వరికీ సాధ్యం కానట్టుగా శ్యామ్ ఇస్తున్న కనికట్టు కలరింగ్ చూస్తే ఎవరైనా ఔరా.అనాల్సిందే.




**అసలు విషయానికొస్తే.. :** ప్రభుత్వం ఇటీవల 6014 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫి కేషన్ ప్రకటిస్తే 4678 అంటే దాదాపు 80 శాతం పోస్టులు శ్యామ్ కోచింగ్ సెంటర్‌కి వచ్చాయని పబ్లిసిటీ చేసుకోవడం దేనికి సం కేతం. ఇది ఎక్కడా సాధ్యమయ్యే పనేనా..? ఇంత బాహాటంగా మోసపూరిత ప్రకటనలు చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్నారని తోటి కోచింగ్ సెంటర్ అకాడమీలు, నిర్వాహకులు వాపోతున్నారు.

### ఆ మహిళ టాప్ ర్యాంకర్ ఎక్కడ చదివారు శ్యామ్..?

మహిళా టాప్ ర్యాంక్ విషయం గమనిస్తే ఈమె శ్యామ్ కోచింగ్ సెంటర్ లో కోచింగే తీసుకోలేదు. ఈమె స్వయంగా కృషి కోచింగ్ సెంటర్ లో కోచింగ్ తీసుకున్నది. ఈమెకు ఈమె పేరెంట్స్ కు డబ్బు ఆశ చూపి ఈ విజయం తన కోచింగ్ సెంటర్‌లో సాధించిందని నిరుద్యోగులను రాబట్టుకునేందుకు మోసపూరిత ప్రకటనలు చేస్తున్నారు. ఇవే కాదు ప్రతి జిల్లా ఫస్ట్ సాధించిన వారికి కూడా రూ.50వేలు ఇచి ఇవి తమ క్లాసుల ద్వారా వచ్చిన ర్యాంకులు అని ప్రకటనలు ఇస్తున్నారు. ఇలాంటి వాటితో పాటు వీరి ఆఫ్లైన్, ఆన్లైన్ క్లాసులు విన్నా , పబ్లికేషన్స్ రూల్స్ పాటించకుండా ప్రింట్ చేస్తున్న దొంగ వ్యాపారం చేసే బుక్స్ చదివిన , ఉచిత పరీక్షలు రాసినా, పొరపాటున వీరు యాప్ డౌన్ లోడ్ చేసుకున్నా, ఇవేకాకుండా వారు యూట్యూబ్ లో ఉచిత డెమో క్లాసులు విన్నా కూడా మా వల్లే మీకు జాబ్ వచ్చిందని వారి విజయాలు కూడా వీరు ఖాతాలోకి వేసుకుంటున్న దౌర్భాగ్యపు సంఘటనలు కోకొల్లలు. నిజంగా వీరు నిర్వహించిన క్లాసులు ఎగ్జామ్స్ నుండి ప్రశ్నలు కూడా రాక వీరి దగ్గర కోచింగ్ తీసుకున్న అభ్యర్థులు లబోదిబో అంటున్న వీరు మాత్రం అబద్ధపు ప్రచారాలు ఘనంగా రెండు రాష్ట్రాలలో అన్ని రకాల మీడియాలో ఇస్తూ.. ముఖ్యంగా పతాక శీర్షికన మాయ ప్రకటనలతో ఈ రిజల్ట్స్ చూపి కొత్త అభ్యర్థులు వారి వద్ద కోచింగ్ తీసుకోవాలని గోబెల్స్ ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నారు.

### దొంగ ర్యాంకర్లను వెంటబెట్టుకొని హెూమ్ మినిస్టర్ అభినందిస్తున్నట్లు ఫోటోలా..?

శ్యామ్ కోచింగ్ సెంటర్ తన గోబెల్స్ ప్రచారాన్ని ఏ స్థాయికి అయిన తీసుకెళ్ళేందుకు వెనకాడడం లేదు. దొంగ ర్యాంకర్లను వెంటబెట్టుకుని ఏకంగా హెూమ్ మినిస్టర్ అభినందిస్తున్నట్టు ఫోటోలు దిగడం వీరికే చెల్లిందని సహ కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు తూర్పారబడుతున్నారు. మరి హెూం శాఖ ఏం చేస్తోందో..?

**– ఏపీస్టేట్ క్రైమ్ బ్యూరో ఇన్‌ఛార్జ్, మేజర్‌న్యూస్**

## అట్టహాసంగా పెనుమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలవర్గం ప్రమాణస్వీకారం

**– కూటమి ప్రభుత్వంలో రైతే రాజు**
**– గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే ఎంవి థామస్**



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** అట్టహాసంగా పెనుమూరు వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం పెనుమూరు లోని మార్కెట్ యార్డ్ కార్యాలయం ఆవరణలో సాగింది. చిత్తూరు గాంధీ సర్కిల్ నుండి పెనుమూరు వరకు 500 కార్లతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం పెనుమూరు బస్టాండ్ కూడలి వద్ద, భారీ గజమాలను క్రేన్ ద్వారా మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణస్వీకారం విచ్చేసిన కృష్ణమ నాయుడు, గంగాధర నెల్లూరు నియోజవర్గ ఎమ్మెల్యే థామస్ కు కూటమి ప్రభుత్వ నాయకులు పెద్ద ఎత్తున బాణాసంచాలు తెలుసు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎం.వి థామస్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులు అయిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరులై నాదన్ , డైరెక్టర్లు లోకమ్మ, దేవరాజు, కోదండ రెడ్డి, నీయాజ్ అలీ , గిరీష్మ, అరుణ, రేణుక, జ్యోతి , శ్యామల, భార్గవి, దుర్గాప్రసాద్, చారుమతి, సుబ్రహ్మణ్యం నాయుడు, వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే థామస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తోనే వ్యవసాయ మార్కెట్ గిడ్డంకులు అభివృద్ధికై తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు పార్టీ ప్రతిష్ట కోసం కృషి చేయాలన్నారు. అలాగే రాబోయే ఎన్నికల్లో ఎలక్షన్ లేకుండానే...ఒక్క సెలక్షన్ తో మాత్రమే పరిపాలనను సాగించాలని ఎమ్మెల్యే థామస్ అన్నారు. అనంతరం పెనుమూరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కృష్ణమ నాయుడు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ పాలకవర్గం అధికారులు రైతులతో సమన్వయంతో ముందుకు సాగి రైతుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి అని రైతులను రాజును చేయడమే తెలుగుదేశ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. కూటమి పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజన్, మాజీ జడ్పీ చైర్మన్ గిరవాణి చంద్రప్రకాష్, మహిళా అధ్యక్షురాలు అరుణ, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.







## రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో ఆగిన రేషన్ పంపిణీ

**– రాజకీయ కక్ష్యతోనే డీలర్‌పై కుయుక్తులు – ఇప్పటివరకు నిత్యావసరాలు పంపిణీ కానీ వైనం**
**– మా డీలర్ ద్వారానే సరుకులు పంపిణీ చెయ్యాలన్న మహిళలు**
**– డీటీకి వినతిపత్రం అందజేసిన పాచిగుంట, పచాపూరు, కనికాపురం నారీమణులు**



**యాదమరి మేజర్ న్యూస్:** మండలంలోని ఓ రేషన్ డీలర్ పై రాజకీయ కక్షల కారణంగా రెవెన్యూ అధికారుల ఉద్దేశ్యపూర్వకంగా రేషన్ పంపిణీ నిలిపివేశారని పలువురు మహిళలు ఆరోపించారు. గురువారం ఉదయం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పాచీగుంట,పచాపూరు,దేవలం, కనికాపు రం గ్రామానికి చెందిన కొందరు మహిళలు రేషన్ పంపిణీ జరగకపోవడంపై డీటీ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పాచిగుంట గ్రామంలోని ఓ రేషన్ షాపు పరిదిలో దాదాపు 332 కార్డు దారులు ఉన్నారు.అయితే గత శనివారం స్మార్ట్ రేషన్ కార్డు ల పంపిణీ ప్రారంభోత్సవంలో భాగంగా సదరు డీలర్ అయిన పెరుమాళ్ కొన్ని అనారోగ్య సమ స్యల కారణంగా హాజరు కాలేకపోయారు.ఈ విషయాన్ని మండల రెవెన్యూ అధికారులకు చికి త్స నిమిత్తం ఆసుపత్రికి వెళ్ళాల్సి వస్తోందని స్మార్ట్ కార్డుల పంపిణీకి ప్రత్యామ్నాయంగా వేరే డీలర్‌కు సూచించాలని కోరుతూ ముందుగానే వారికి సమాచారం అందించారని అన్నారు. అయితే ఎప్పటి నుంచో ఆ షాపుపై కన్నేసిన ఓ కూటమి నేత ఇదే అదనుగా భావించి రెవెన్యూ అధికారులతో కుమ్మక్కయ్యారు అని ఆరోపించారు.అందులో భాగంగానే అతని వద్ద ఉన్న ఈ పాస్ యంత్రాన్ని స్వాదీనం చేసుకున్నారు.స్మార్ట్ కార్డుల పంపిణీకి సదరు డీలర్ ఉద్దేశ్యపూర్వకం గానే గైర్హాజరు అయ్యారని తహశీల్దార్ పార్థసారథి ఆర్డీవో కి పిర్యాదు చేశారు.అయితే నిత్యావసరాలను లబ్దిదారులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయం గా సంబంధిత రెవెన్యూ సిబ్బందిచే పంపిణీ చేస్తామని తహశీల్దార్ చెప్పారు.కానీ ఐదు రోజులు కావస్తున్నా సంబంధిత రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇంతవరకు రేషన్ పంపిణీ జరగలేదని అన్నారు.ఇంటి పాటున ఉండాల్సిన నారీమణులు రేషన్ కోసం కాళ్లరిగేలా తిరుగుతున్నామని వాపోయారు.

## శ్రీకాళహస్తి పట్టణం టైలర్స్ అసోసియేషన్ అభివృద్ధే ధేయంగా కృషి

**– ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ కాలనీలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్‌రెడ్డి, వారి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే సొంత నిధులతో టైలర్స్ అందరికీ లైఫ్ ఇన్సూరెన్స్ కార్డులను పంపిణ చేశారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులకు టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి దృశ్యాలవాలతో పూలమాలలతో సన్మానించడం జరిగింది. టైలర్స్ అందరికి న్యాయం చేస్తామని, మా నాన్న స్థాపించిన ఈ టైలర్స్ కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణం టైలర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై యువత అవగాహన కలిగి ఉండాలి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో కోర్ ఎన్ హెచ్ ఓ చిత్తూరు సంస్థ సిబ్బంది పీఎం సద్దామ్, ఓ పీ లక్ష్మీ గురువారం నగరం లోని స్థానిక సావిత్రమ్మ మహిళ డిగ్రీ కళాశాల నందు ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, అధ్యాపక సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సమాజ నిర్మాతలు గురువులు



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** సమాజంలో ఉత్తమ సమాజ నిర్మాతలు గురువులే అని పెద్దపంజాణి ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు రెడ్డి అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఏటా నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవాన్ని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ప్రధానో పాధ్యా యులు బాబురెడ్డి అధ్యక్షతన గురువారం ముందస్తుగా నిర్వహించారు. ముందుగా డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉత్తమ సమాజ నిర్మాతలని,మట్టి ముద్దలను సైతం మాణిక్యాలుగా తీర్చిదిద్దే గొప్ప శిల్పులని, సమాజంలో ఎంతో ఉన్నత, ఉత్కృష్టమైన గురుతర బాధ్యతలను స్వీకరించి ఉపాధ్యాయులుగా సేవలందించడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, ఇందిర, తేజోవతి, ఫహీమున్నిసా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఏ పి ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా వుయ్యాల శ్రీనివాస్ నియామకం



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఏపి ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా చిత్తూరు నగరానికి చెందిన జనసేన నాయకులు వుయ్యాల శ్రీనివాస్ ను రాష్ట్ర ప్రభుత్వం నియ మించింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ నిబద్ధత కలిగిన కార్యకర్తగా తొలినుంచి పవన్ కళ్యాణ్ వెంట నడిచి రాష్ట్ర జనసేన ఐటీ విభాగంలో పనిచేస్తున్న తనను గుర్తించి రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్‌గా నియమించినందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేనాని పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి,రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్,జనసేన నాయకుల కు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు ఉపాధ్యాయ దినోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కచ్చపి ఆడిటోరియంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించనున్నట్లు డీఈఓ కేవీఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఇంచార్జి మంత్రితో పాటు కలెక్టర్, ఉన్నతాధికారులు పాల్గొని జిల్లా నుంచి ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేయనున్నట్లు తెలియజేశారు.

## సెరికల్చర్ పథకం ద్వారా రైతులకు ఎక్కువ ఆదాయం



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** కడపల్లి గ్రామ పంచాయతీ పోదూరు గ్రామంలో ఉపాధి హామీ పథకం మరియు పట్టు పరిశ్రమ శాఖ ద్వారా ఆరు లక్షల అంచనా వ్యయంతో పూర్తయిన సెరికల్చర్ షెడ్డును మరియు పట్టు సాగును ఎంపీడీవో ఎ.పి.ఆర్.కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు గోవిందయ్య పట్టు సాగు పథకం లాభాదాయంగా ఉన్నదని ఉపాధి హామీ పథకం మరియు పట్టు పరిశ్రమ శాఖ ద్వారా మంజూరుకాబడిన ఈ షెడ్డు ద్వారా పట్టు సాగు చేస్తూ నెలకు లక్ష రూపాయలు ఆదాయం పొందుతున్నట్లు ఎంపీడీవోకి తెలియజేశారు. దీనిపై ఎంపీడీవో ఎ.పి.ఆర్.కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరంలో 75 సెరికల్చర్ షెడ్లు మంజూరైనట్లు వాటిలో 20 షెడ్లు పూర్తి కాబడి, ఒక కోటి 20 లక్షలు లబ్దిదారులకు చెల్లించినట్లు తెలిపారు. ఇంకా 50 షెడ్లు పూర్తి కావాల్సియున్నదని దీన్ని ఇంకా పూర్తి చేయాలని రైతులకు తెలిపారు.

## వైభవంగా వరసిద్ధి వినాయక స్వామి నిమజ్జనోత్సవం

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** వినాయక చవితి సందర్భంగా రాళ్లబూదుగూరులో వినాయక యూత్ ఆధ్వర్యంలో 13 వ వార్షికోత్సవం సందర్భంగా భారీ గణనాథుని ఏర్పాటు చేశారు. వినాయక చవితి నుండి గురువారం వరకు స్వామివారి కి 9 రోజులు విశేష పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ ప్రతిరోజు నిత్య అన్నదాన కార్యక్రమాలను, క్రీడల పోటీలను మరియు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. చివరి రోజు స్వామివారి లడ్డును వేలంపాట ద్వారా రాళ్లబూదుగూరు గ్రామానికి చెందిన కృష్ణమూర్తి దర్శిత్ 60 వేల రూపాయలకు వేలం పాడి స్వామివారి లడ్డును దక్కించుకున్నారు. స్వామివారికి సంబంధించిన నాణ్యాన్ని అదే గ్రామానికి చెందిన మహేష్ 16 వేల రూపాయలు వేలం పాడి దక్కించుకున్నారు. లక్కీ డిప్ ద్వారా గణేష్ స్వామి వారి లడ్డూను పొందారు.చివరి రోజు విశేష పూజలు చేసి గ్రామ వీధులలో ఊరేగింపు చేస్తూ కోలాటాల నడుమ వివిధ డప్పు వాయిద్యాలు వాయిస్తూ, టపాకాయలు కాలుస్తూ స్వామి వారిని గ్రామంలోని కోనేరులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో వినాయక యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## నేటి నుండి "పాలియేటివ్ కేర్" పై శిక్షణ..



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** నేటి (శుక్రవారం) నుండి 7వ తేదీ ఆదివారం వరకు మూడు రోజుల పాటు స్థానిక రుయా ఆసుపత్రి లోని డిపార్ట్మెంట్ ఆఫ్ సర్జరీ నందు పాలియేటివ్ కేర్ పై శిక్షణ కల్పిస్తున్నట్లు రోటరీ క్లబ్ తిరుపతి అధ్యక్షుడు రాజేంద్రశెట్టి తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్వి మెడికల్ కళాశాల సహకారంతో 30 మందికి వాలంటరీ పాలియేటివ్ కేర్ పై మూడు రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. పాలేటివ్ కేర్ సెంటర్లు ఉన్న సత్య సాయి,హైదరాబాద్,బెంగళూరు లోని క్యాన్సర్ ఆసుపత్రులకు వెళ్లి అక్కడ పేషెంట్లకు ఏ రకమైన నివారణ చర్యలు తీసుకుంటారో మూడు రోజులపాటు శిక్షణ కల్పిస్తామన్నారు. సమావేశంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ సోమ రవికుమార్,డాక్టర్ భారతి,డాక్టర్ నాగేంద్ర కుమార్,డాక్టర్ సోమేష్ కుమార్ పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను క్షేత్ర స్థాయిలో తీసుకువెళ్లాలి



**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశం గురువారం మండల తాసిల్దార్ కార్యాలయం నందు ఎం ఆర్‌ఓ రాము అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు మునీంద్ర మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వము అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో తీసుకుని వెళ్లాలని కమిటీ సభ్యులకు సూచించారు. వాసులు ఏ పీ ఓ శివ కుమార్ సంబంధిత అధికారులు ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు నాగే నాయక్, చిన్న రాయుడు,రాజా, అశోక్, శ్రీనివాసులు, చిన్నప్ప, నరసింహులు, ఆయుబ్ ఖాన్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీయూకు ప్రతిష్టాత్మక ఐఎస్ ఓ సర్టిఫికేషన్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంకు ప్రతిష్టాత్మకమైన ఐఎస్ఓ గుర్తింపు లభించింది. ఈ మేరకు గురువారం ఎస్వీయూ శ్రీనివాస ఆడిటోరయంలో ఐఎస్ఓ బృందం వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూ పతి నాయుడుకు ఐఎస్ఓ ధృవ పత్రాలను అందజేస్తారు. విద్యానైపుణ్యం, స్థిరత్వం, సమగ్రాభివృద్ధి, నిబద్ధత వంటి అంశాలపై ప్రగతి సాధించిన వర్సిటీగా అంతర్జాతీయ గుర్తింపు పొంది ఉన్నత శిఖరాలను అదురోహించిందని వర్సిటీ అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. వర్సిటీ ఈ స్థాయి చేరుకోవడంలో బోధన, బోధనేతర సిబ్బంది కృషి ఎనలేనిదని కొనియాడారు. పర్యావరణ ప్రోత్సాహకంలో ఐఎస్ఓ 14001, ఇందన పొదుపు పద్ధతుల నిర్వహణలోల ఐఎస్ఓ 50001, నాణ్యమైన విద్యాసేవలకు సంభందించి ఐఎస్ఓ 21001, అతిథి సేవలు, ఆహార భద్రత విషయంలో ఐఎస్ఓ 22000 గుర్తింపు లభించిందని వర్సిటీ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా విసి అప్పారావు మాట్లాడుతూ ఈ విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించిన అధ్యాపక, బోధనేతర సిబ్బందిని, విద్యార్థులను ప్రశంసించారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఈ ధృవపత్రాలు విద్య, పరిశోధన, పరిపాలన, క్యాంపస్లో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పడానికి ఆత్మవిశ్వాసం అందిస్తాయని అన్నారు.

## ఘనంగా వినాయకుల నిమజ్జనం



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** చౌడేపల్లిలో ఒక్కొక్కటిగా, వీధి, వీధిన, వాడవాడలా కవివిని ఎరుగని విధంగా ప్రారంభమైన నిమజ్జనాలు, పట్టణం లో మారుమ్రోగిన గణపతి నామస్మరణలు,అదరగొట్టిన డ్యాన్స్ లు,బళ్ళారి డ్రమ్స్ తో దద్దరిల్లిన చౌడేపల్లి బజారు వీధి,కుమ్మర వీధి,మంగళవీధి,టీచర్స్ కాలనీ,నాయుని వారి పాళ్యం, ఎలక వాహనం పైన విహరించే వినాయకుడు, నాగశేషు పై విహరించిన వినాయకుడు ఇలాంటి రకరకాల వినాయకులు ఒక్కొక్కటిగా ఉదయం పదకొండు గంటలకు ప్రారంభమైన వినాయక నిమర్జనాలు రాత్రి ఏడు గంటల వరకు వీధివీధినా గణపతులను,ఎటుచూసినా రంగులే రంగులు,గుర్తుపట్టడానికి కూడా వీలులేని విధముగా ఒకరి పై ఒకరు రంగులు చల్లుకొని,బళ్ళారి డ్రమ్స్ తో ఆటపాటలతో,ఘనంగా నిమర్జన కార్యక్రమం చేశారు.

## అధికారుల పని తీరు బాలేదు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** ఏపీ రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను ,పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణ తేజ ను మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు అమరావతి సచివాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మండలంలోని అధికారుల పని తీరు బాలేదని,అధికారులు వ్యవహరి ధోరణి పట్ల వాత పూర్వకంగా మంత్రి అనగాని సత్య ప్రసాద్ కి ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మురళీకృష్ణారెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు శివకుమార్ మొదలియార్, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు స్వర్ణముఖి ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రమేష్ నాయుడు, చైతన్యక్రిష్ణారెడ్డి,కాటూరు గోపాలరెడ్డి నియోజకవర్గ వాణిజ్య విభాగం కార్యదర్శి కలవకోలు మునీష్ లు ఉన్నారు.

## చెరువులో నాణ్యమైన చేప పిల్లల పెంపకం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణం లోని బి ఎం ఎస్ క్లబ్ నందు స్థానిక మత్స్యకార సంఘం అధ్యక్షులు కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకవర్గం సభ్యులు 1,50,000 వివిధ రకాల చేప పిల్లలను చెరువులో వదలారని, ఇందులో బంగారు తీగ, కొరమేను, కట్ల వంటి పలు రకాల నాణ్యమైన చేప పిల్లలు ను స్థానిక పుంగమ్మ చెరువులో అలాగే అందుబాటులో ఉన్న చెరువుల్లో వదిలినట్లు తెలిపారు. మత్స్యకార సంఘం బెస్త సామజిక వర్గం అభివృద్ధి చెందాలని ఆర్థికంగా సమస్య లు లేకుండా ఉండేందుకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా మత్స్య శాఖ ఉన్నత అధికారులు, స్థానిక మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, తాహసిల్దార్ రాము, స్థానిక సిఐ సుబ్బారాయుడు, మున్సిపల్ పా లక మండలి సభ్యులు,అధికారులు సహకరించడం ఎంతో హర్షదాయ కం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దొర స్వామి, కామేశ్వరరావు, రఘుబాబు, ప్రకాష్, చంద్రబాబు, బాల సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, మునస్వామి, చంద్రమోహన్,విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## అత్యాచారయత్నం కేసులో నిందితుడు అరెస్ట్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మైనర్ బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన ప్రసాద్ అనే నిందితుడిని గురువారం మధ్యాహ్నం అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు కార్వేటినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమంతప్ప, వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్యలు తెలిపారు. సిఐ విలేకరులకు తెలిపినవివరాలు మేరకు బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఓ విద్యార్థి చదువు నిమిత్తం వెదురుకుప్పం పాఠశాలకు రావడానికి తమ ఇంటి వద్ద బుధవారం నిలుచుని ఉంది. బాలికను తమ ద్విచక్ర వాహనములో వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు తీసుకువెళతానని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ప్రసాద్ నమ్మబలికాడు. విద్యార్థి నమ్మి ప్రసాద్ ద్విచక్ర వాహనాన్ని ఎక్కి కూర్చుంది. కమ్మకండిగా సమీపంలోని నాగరాజు మామిడి చెట్టు వైపు ప్రసాద్ తన ద్విచక్ర వాహనాన్ని మళ్లించాడు. ఎవరూ లేరని భావించి తమ ద్విచక్ర వాహనాన్ని నిలుపుదల చేసి బాలికపై ప్రసాద్ అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. బాలిక ప్రసాద్ నుండి తప్పించుకుని వెదురుకుప్పం వైపు వెళుతుండగా, బాలికను ప్రసాద్ వెంబడించాడు. బాలికను జరిగిన విషయాన్ని ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించి పాఠశాలల్లో దింపేస్తానని తమ వాహనంలో ఎక్కించుకుని పాఠశాల వద్ద దింపి పరారయ్యాడు. జరిగిన విషయాన్ని విద్యార్థి ప్రధానోపాధ్యాయులకు తెలియజేసింది. ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని కుటుంబానికి సమాచారాన్ని చేరవేయడంతో కుటుంబంలోని తల్లి, మేనమామ బాబు వెదురు కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కార్వేటినగరం సిఐ సమగ్రమైన దర్యాప్తు జరిపించి నిందితుడిని గురువారం ఇనాం కొత్తూరు సమీపంలో మధ్యాహ్న 3 గంటల ప్రైగా అరెస్టు చేసి అతని వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. నిందితుడిని రిమాండ్ నిమిత్తం పుత్తూరు కోర్టుకు తరలించినట్లు సిఐ తెలిపారు. మైనర్ బాలికలు, మహిళలపై అత్యాచారయత్నాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు కార్వేటినగరం సిఐ హనుమంతప్ప హెచ్చరించారు.

# భారతానికి మార్గనిర్దేశకులు గురువులే

- ఎస్వీయూలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** నేటి భావిభారత మార్గనిర్దేశకులు గురువులేనని ఎస్వీయూ వీసీ సీహెచ్ అప్పారావు తెలిపారు ఎస్వీయూ శ్రీనివాస ఆడిటోరియంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవేడుకలు సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పద్మావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, ఆయన ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపు పొంది గురుతర బాధ్యతను దేశం గర్వించేలా నిర్వహించిన మహనీయులన్నారు. అబ్దుల్ కలాం ఉపాధ్యాయుడిని క్యాండిల్ వెలుగుతో పోల్చారని, తాను కరుగుతున్నా వెలుగునిచ్చేది గురువేనని తెలిపిన విషయాన్ని గుర్తు చేస్తారు. వర్సిటీ సాంకేతికత పరంగా వృద్ధి చెందిందని, కృత్రిమ మేధస్సు, క్వాంటమ్ టెక్నాలజీతో మరింత అభివృద్ధిపథంలో నడిచేందుకు అడుగులు వేస్తోందన్నారు. రిజిస్ట్రార్ భూపతి నాయుడు మాట్లాడుతూ గురువులు నిత్య విద్యాదాతలని, గురువును దేవుడిగా సమాజం భావిస్తుందన్నారు.

**ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డులు:** ఎస్వీయూలో 2025 ఏడాదికి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన అధ్యాపకులు ఆచార్య ప్రయాగ, ఆచార్య చంద్రశేఖరయ్య, ఆచార్య నారాయణ, డాక్టర్ పద్మజ, డాక్టర్ సునీత, ఆచార్య చంద్రాయుడు, ఆచార్య జ్యోతి, ఆచార్య సరోజమ్మ, ఆచార్య నాగజ్యోతి, డాక్టర్ హేమలత, రుద్రమదేవి, డాక్టర్ స్వరూపరాణి, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ విజయలక్ష్మి, ఆచార్య సుబ్బారావు, ఆచార్య రమశ్రీ, ఆచార్య సుధారాణి, ఆచార్య హేమ, ఆచార్య అఖిల స్వతంత్రకు అవార్డులు అందజేశారు. అనంతరం 2024 రాష్ట్ర ఉత్తమ అవార్డుల గ్రహీతలను సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించి సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ సుధారాణి, ఓపీఎల్రెడ్డి, ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ శ్రీనివాసులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## విద్యార్థులు క్రమశిక్షణతో రాణించాలి : ఎంపీడీఓ

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** విద్యార్థులు క్రమశిక్షణతో విద్యలో రాణించాలని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ పేర్కొన్నారు.రాయలపేట సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని ఎంపీడీవో బాలాజీ గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగదిని, వంట తయారీ విధానాన్ని పరిశీలించారు. తప్పనిసరిగా ప్రతిరోజు కూరగాయలు, వంట పాత్రలు వంట పదార్థాలు శుభ్రం చేయాలని వంటవారు కూడా శుభ్రత పాటించాలన్నారు.హాస్టల్లో పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలి సూచించారు. 17 మంది విద్యార్థినులు అల్పాహార సమయానికి హాస్టల్లో హాజరై ఉన్నట్లు గమనించారు.హాస్టల్ లో వసతుల గురించి విద్యా బోధన గురించి భోజన నాణ్యత గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. క్రమశిక్షణతో మంచి వ్యక్తిత్వంతో ధ్యానం, యోగ, వ్యాయామ పద్ధతులు పాటిస్తూ, విద్యార్థులు విద్యలో, క్రీడల్లో రాణించాలని ఆయన అన్నారు.వార్డెన్ కుసుమకుమారి సెలవులో ఉన్నందువలన చౌడేపల్లి హాస్టల్ వార్డెన్ దీపకుమారి ఇన్చార్జిగా ఉండటంతో ఆమెతో ఫోన్లో మాట్లాడి ఎలాంటి లోటుపాట్లు లేకుండా సక్రమంగా హాస్టల్ నిర్వహణ చేయాలని, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఎంపీడీవో సూచించారు.ఈ కార్యక్రమంలో రాయలపేట పంచాయతీ కార్యదర్శి రెడ్డి శేఖర్, మహిళా సంరక్షణ కార్యదర్శి సమీరా పాల్గొన్నారు.



## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**యాదమరి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రభుత్వ బడులలో అంకిత భావంతో ,నిస్వార్థంగా పని చేసే కొంత మంది గురించి ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా గుర్తు తెచ్చుకుందాం. యాదమరి మండలంలో టీచర్ కె .కనకాచారి 22 సంవత్సరాలుగా మండలంలో పనిచేస్తున్నారు. ఆయన పనిచేసిన గ్రామాలైన డి.కె.చెరువు, దళవాయిపల్లె, పెరుమాళ్ళపల్లె, ప్రస్తుతం పనిచేస్తున్న కాశిరాళ్లలో అభిమాన శిష్య బృందం వందల మంది ఉన్నారు. గత పది సంవత్సరాలుగా మహిళ టీచర్స్ డే ను తన సొంత ఖర్చుల తో ఘనంగా నిర్వహిస్తున్నాడు. ఆయన ఉమ్మడిజిల్లాలో సంకల్పం అవార్డు,, జిల్లా స్థాయిలో2019లో ఉత్తమ టీచర్ అవార్డు కూడ తీసుకున్నాడు. రెండుసార్లు యు.పి స్థాయిలో రాష్ట్ర స్థాయి సైన్స్ విజ్ఞాన మేళా విద్యార్థులు తీసుకెళ్ళాడు. విద్యార్థుల మనస్సులో చిన్న తనం నుంచే మా అభిమాన గురువు అని ముద్ర వేసుకొని ఉంటారు ఆయన. ఈయన పి.ఆర్.టి.యు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఉన్నాకూడ ఏ రోజూ కూడ నాయకుడు అనే భావం లేకుండా నవ్వుతూ అందరిని నవ్విస్తూ, కలుపు నీ నీగోరు తనంగా ఉండే సున్నితమైన మనస్సు తత్వం కలిగిన వాడు. ఆయనకు ఇప్పుడు ప్రత్యేక అభినందన వందనాలు తెలియజేయాల నీ సాటి టీచర్లు, విద్యార్థులు విద్యార్థినీలు తెలిపారు.

## మంచి సమాజ నిర్మాణంలో గురువు పాత్ర విశిష్టమైనది

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విభాగము ఆధ్వర్యంలో గురువారం ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని గురువందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజున ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం వెనుక గల కారణాన్ని వివరిస్తూ విద్యార్థి వ్యక్తిత్వ వికాసానికి విద్య మూలహేతువు అయితే విద్యార్థి అభ్యున్నతిని ఆకాంక్షించే దివ్య చైతన్య మూర్తి గురువు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజను చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి, అధ్యాపకులు సీ ఎన్ లత, సుబ్బారావు, హరిబాబు, బాబు, భార్గవి తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అభినందన సభను జయప్రదం చేయండి

**సూళ్లూరుపేట మేజర్, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట వ్యవ శాయ మార్కెట్ కమిటి చైర్మన్ గా రాజకీయ చాణిక్యుడు, అందరివాడు సూళ్లూరుపేట పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు ఆకు తోట రమేష్ గురువారం కమిటి సభ్యులు లతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ కార్యకర్తగా గుర్తించి ఈ రోజు నాకు సూళ్లూరు పేట మార్కెటింగ్ చైర్మెన్ గా అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ ఎన్ విజయశ్రీ, సూళ్లూరుపేట నియోజక వర్గం తెలుగు దేశం పార్టీ ఇన్చార్జీ నెలవల సుబ్రమణ్యం, ప్రముఖ పారిశ్రామిక వేత్త కొండే పాటి గంగా ప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందులో భాగంగా ఈ 7 వ తేదీ సూళ్లూరు పేట పట్టణ ప్రాంతంలోని యస్. కె. యస్. కళ్యాణ మండపంలో అభినందన సభ నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ సభకు ఇన్చార్జీ మంత్రి అనగాని సత్య ప్రసాద్, ఎమ్మెల్యే విజయశ్రీ, రానున్నట్లు తెలిపారు. ఈ యొక్క అభినందన సభకు తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఇందలో బాగంగా నియోజక వర్గంలోని దొరవారి సత్రం మండలంలో మార్కెట్ యార్డ్ కు ఉన్న సమస్యలకు చెక్ పెట్టి దానిని కూడ అందు బాటులోకి తీసుకు రావడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ యార్డ్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు. పాల్గొన్నారు.



## చిరుత దాడిలో ఆవు మృతి

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలో ని పరికిదొన గ్రామ పంచాయతీ సామిరెడ్డిపల్లి అటవీప్రాంతంలో చిరుత పులి సంచరిస్తున్నట్లు, నెల రోజుల క్రితం గంగాధర్ పాడి ఆవును చంపినట్లు గతంలోనే అనేక సార్లు అటవీ శాఖ అధికారులకు పిర్యాదు చేసినా సరిగా పట్టించుకోలేదని, గ్రామస్తులు వాపోయారు. ఈ క్రమంలో బుదవారం మధ్యాహ్నం రైతు హరినాథ్ కు చెందిన పాడి ఆవులను పొలం వద్ద మేతకోసం తోలుకొని పోగా అందులో ఒకదానిపై చిరుత పులి దాడి చేసి హతమార్చినదని రైతు వాపోయాడు.గత సంవత్సర కాలంలో చిరుత దాడిలో నాలుగు పాడి ఆవులు మృతి చెందాయని.తక్షణమే అధికారులు చర్యలు చేపట్టి, రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## సురుటుపల్లి ట్రస్టు బోర్డు నియామకంపై ఆశావహుల దరఖాస్తుల పరిశీలన

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి నియామకం కోసం ఆశావహులు నుంచి అందిన దరఖాస్తులను దేవాదాయ శాఖ అధికారుల బృందం పరిశీలించారు.గురువారం ఆలయ కార్య నిర్వహణ అధికారి కార్యాలయంలో ఈవో లత ఆధ్వర్యంలో జిల్లా దేవాదాయ శాఖ అధికారి రామ కృష్ణారెడ్డి, దేవాదాయ శాఖ టెంపుల్ ఇన్స్పెక్టర్ ఫణిరాజసయన, జూనియర్ అసిస్టెంట్ దినేష్ బృందం దరఖాస్తులను పరిశీలించింది. ఈ క్రమంలో ట్రస్ట్ బోర్డు నియామకానికి సంబంధించి 104 దరఖాస్తులు అందగా, 83 మంది దరఖాస్తు పరిశీలనకు హాజరైనట్లు దేవాదాయ అధికారులు పేర్కొన్నారు.ప్రధానంగా అధికారుల బృందం దరఖాస్తుదారుల సమర్పించిన కుల ధ్రువీకరణ పత్రం, విద్యా అర్హత,ఆలయానికి విరాళాలు,అఫిడవిట్ , నేరాలకు సంబంధించిన వ్యక్తిగత అఫిడవిట్ వంటివి పరిశీలించారు.కాగా మిగిలిన 21 మంది దరఖాస్తు పరిశీలనకు గైరాజరయ్యారు.అయితే మిగిలిన దరఖాస్తులను కూడా సెప్టెంబర్ ఆరో తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒక గంట వరకు దేవాదాయ అధికారుల బృందం పరిశీలించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆలయ ఈవో లత పేర్కొన్నారు.గురువారం గైరాజరైన వారు శనివారం దరఖాస్తు పరిశీలనకు హాజరుకావాలని కోరారు.



## ఎస్వీయూలో ఆరుగురికి రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూలో పనిచేస్తున్న ఆరుగురు అధ్యాపకులకు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డులు వరించాయి. ఇందులో పాపులేషన్ స్టడీస్ అండ్ సోషియల్ వర్క్ విభాగం అధ్యాపకులు టి చంద్రశేఖరయ్య, బయెకెమిస్ట్రీ విభాగం అధ్యాపకులు ఎం బాలాజీ, బాటనీ విభాగం అధ్యాపకులు టి విజయ, కంప్యూటర్సైన్స్ ఇంజనీరింగ్ అధ్యాపకులు డీవీ సుబ్బారావు, ఈసీఈ విభాగం అధ్యాపకురాలు టి రమశ్రీ, కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ పి అఖిల స్వతంత్ర ఉన్నారు. అలాగే ఎస్వీ డబ్ల్యు డిగ్రీ కళాశాల జువాలజీ అధ్యాపకులు, శ్రీపద్మావతి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి భువనేశ్వరి దేవికి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది. వీరందరికీ విజయవాడ వేదిక శుక్రవారం జరిగే ఉపాధ్యాయ దినోత్సవంలో విద్యాశాఖ మంత్రి, అధికారుల చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు స్వీకరించనున్నారు.



## ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యంకు ఉత్తమ పురస్కారం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో అగ్రోనమీ విభాగం ప్రొఫెసర్ డా.డి.సుబ్రహ్మణ్యంకు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ వరించింది. ఆయన విద్యార్థులకు అందించిన సేవలకు గాను రాష్ట్ర ప్రభుత్వం అవార్డుకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.


## అత్యాచారయత్నం కేసులో నిందితుడు అరెస్ట్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మైనర్ బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన ప్రసాద్ అనే నిందితుడిని గురువారం మధ్యాహ్నం అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు కార్వేటినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమంతప్ప, వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్యలు తెలిపారు. సీఐ విలేకరులకు తెలిపిన వివరాలు మేరకు బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఓ విద్యార్థి చదువు నిమిత్తం వెదురుకుప్పం పాఠశాలకు రావడానికి తమ ఇంటి వద్ద బుధవారం నిలుచుని ఉంది. బాలికను తమ ద్విచక్ర వాహనములో వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తీసుకువెళతానని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ప్రసాద్ నమ్మబలికాడు. విద్యార్థి నమ్మి ప్రసాద్ ద్విచక్ర వాహనాన్ని ఎక్కి కూర్చుంది. కమ్మకండిగా సమీపంలోని నాగరాజు మామిడి చెట్లు వైపు ప్రసాద్ తన ద్విచక్ర వాహనాన్ని మళ్లించాడు. ఎవరూ లేరని భావించి తమ ద్విచక్ర వాహనాన్ని నిలుపుదల చేసి బాలికపై ప్రసాద్ అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. బాలిక ప్రసాద్ నుండి తప్పించుకుని వెదురు కుప్పం వైపు వెళుతుండగా, బాలికను ప్రసాద్ వెంబడించాడు. బాలికను జరిగిన విషయాన్ని ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించి పాఠశాలల్లో దింపేస్తానని తమ వాహనంలో ఎక్కించుకుని పాఠశాల వద్ద దింపి పరారయ్యాడు. జరిగిన విషయాన్ని విద్యార్థి ప్రధానోపాధ్యాయులకు తెలియజేసింది. ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని కుటుంబానికి సమాచారాన్ని చేరవేయడంతో కుటుంబంలోని తల్లి, మేనమామ బాబు వెదురు కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కార్వేటినగరం సిఐ సమగ్రమైన దర్యాప్తు జరిపించి నిందితుడిని గురువారం ఇనాం కొత్తూరు సమీపంలో మధ్యాహ్న 3 గంటల ప్రైగా అరెస్టు చేసి అతని వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. నిందితుడిని రిమాండ్ నిమిత్తం పుత్తూరు కోర్టుకు తరలించినట్లు సిఐ తెలిపారు. మైనర్ బాలికలు, మహిళలపై అత్యాచారయత్నాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు కార్వేటినగరం సిఐ హనుమంతప్ప హెచ్చరించారు. అవసరమైతే రౌడీషీటర్లతోపాటు, పిడి యాక్ట్‌ను నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# లాఠీ పదోన్నతి అధోగతిలో.. ప్రమోషన్ రాని సిఐలు విఆర్ఎస్ బాట?

**ఏపీస్టేట్ క్రైమ్ బ్యూరో ఇన్‌ఛార్జ్, మేజర్‌న్యూస్ :** 1995 ,1996,బ్యాచుకు చెందిన సీఐ,డీఎస్పీగా ప్రమోషన్ రాకపోవడంతో 13 రోజుల క్రితం విఆర్ఎస్ కు అప్లై చేసినట్టు సమాచారం. రెండు నెలల క్రితం కొత్తచెరువుకు వచ్చినప్పుడు నారా లోకేష్ వద్దకు వెళ్లి ఈ సీఐలు తమకు న్యాయం చేయాలని ప్రమోషన్లకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నారా లోకేష్ పూర్తి స్థాయిలో విచారణ చేస్తానని చెప్పినట్లు సమాచారం. అందరికీ ప్రమోషన్లు వస్తున్నాయని తమకు మాత్రం ప్రమోషన్లు రాకపోవడంపై సిఐలు ఎన్నోసార్లు అధికారులకు రాజకీయ నాయకులకు విన్నవించినప్పటికీ ప్రమోషన్లు రాకపోవడంపై ఎన్నో




సంవత్సరాలుగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బ్యాచ్ లో ఉన్నవారు ఇద్దరు సిఐలు, రిటైర్ అయి కూడా కొన్ని నెలలు కావస్తుంది. ఈ బ్యాచ్ కి చెందిన ఒక సీఐ ఎంతోమంది అధికారుల వద్దకు రాజకీయ నాయకుల వద్దకు వెళ్లి మంత్రులతో ఎన్నోసార్లు చర్చించినప్పటికీ ప్రమోషన్ రాకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ 13 రోజుల క్రితం వీఆర్ఎస్ కు అప్లై చేసినట్లు సమాచారం. వీరే కాకుండా అనంతపురం జిల్లా వ్యాప్తంగా గత పది సంవత్సరాలుగా కానిస్టేబుళ్లు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ల వరకు వచ్చి ప్రమోషన్లు ఆగిపోయిన పరిస్థితి. వీరితోపాటు ఉద్యోగాలు నిర్వహిస్తున్న కోస్తా ఆంధ్రాలో ఉన్నవారు మూడు ప్రమోషన్లు పొంది ఏఎస్ఐలుగా విధులు నిర్వహిస్తున్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, హోమ్ మినిస్టర్, డిజిపి, పక్క ప్రణాళిక తీసుకుని కసరత్తు చేస్తే తమకు ఇప్పుడున్న పరిస్థితులలో ప్రమోషన్లు విషయం చేయడం కష్టమైన పని కాదని వీరు, తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మళ్లీ ప్యానెల్ ఇయర్ వచ్చేంతవరకు వేచి చూడాల్సిందేనా?**

రాష్ట్రవ్యాప్తంగా కేవలం మాకు మాత్రమే ఐదు ప్రమోషన్లు రావాల్సి ఉంటే ఒక్క ప్రమోషన్ తోనే సరిపెట్టుకొని రిటైర్డ్ అయ్యే పరిస్థితికి తాము వచ్చామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆగస్టు 31 తో ప్యానల్ ఇయర్ అయిపోయినదని ఇప్పుడు ఏం చేయలేని పరిస్థితి, మళ్లీ వచ్చే సంవత్సరం,ప్యానెల్ ఇయర్ వచ్చేంతవరకు వేచి చూడాల్సిందేనని తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా గతంలో స్పెషల్ బ్రాంచ్ కు ఎస్సీ ఎస్టీ డిఎస్పీలుగాను స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీలను మహిళా పోలీస్ స్టేషన్లకు డీఎస్పీలు ప్రమోషన్ల మీద వీరికి అవకాశాలు ఉండేవి. అయితే ఆ ప్రమోషన్లు పూర్తిస్థాయిలో నిలిపియడంతో డైరెక్ట్ గా ప్రమోషన్లు ఆపేశారు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఖాళీ పోస్టులు లేవని అందువల్ల ప్రమోషన్లు ఇవ్వడం కుదరదని వీరికి చెబుతూ ఉండడం పై ప్రతి సంవత్సరం వీరు ఎన్నిసార్లు అధికారులకు వెల్లడించినా ఎవరూ పట్టించుకోని పరిస్థితి, డిజిపి దొరవారు, ఇప్పటినుంచైనా కసరత్తు చేసి జనవరిలో ప్రమోషన్లు ఇచ్చే లాగా ఏర్పాటు చేస్తే తమకు కొంచమైనా ఉపశమనం ఉంటుందని వీరు చెప్పుకుంటున్న పరిస్థితి.

# నేడు తిరుపతిలో క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్పో

**- ఎక్స్పోను ప్రజలందరూ సభ్యులు చేసుకోండి**

**- క్రెడాయ్ చైర్మన్ కె.గోపినాథ్, అధ్యక్షుడు ఎం.రాంప్రసాద్ పిలుపు**




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** క్రెడాయ్ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీ శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు డీబీఆర్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్ హాల్లో క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్పో-2025ను నిర్వహిస్తున్నట్లు క్రెడాయ్ తిరుపతి చాప్టర్ చైర్మన్ కె.గోపినాథ్. అధ్యక్షుడు ఎం.రాంప్రసాద్ తెలిపారు. గురువారం తిరుమల బైపాస్ రోడ్డులోని క్రెడాయ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎక్స్పో వివరాలను మీడియాకు వెల్లడించారు. క్రెడాయ్ సంస్థ ఆధ్వర్యంలో గత 12 ఏళ్లుగా తిరుపతిలో ఎప్పటికప్పుడు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నిర్మాణ రంగ ఉత్పత్తుల ప్రజలకు, బిల్లడర్లకు పరిచయం చేస్తూ వారి కలల సాకారానికి తోడ్పాటు అందించడం జరుగుతోందన్నారు. ప్రస్తుతం తాము ఏర్పాటు చేస్తున్న క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్ ఫోను శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాపర్టీ ఎక్స్ ఫో ప్రదర్శనలో నిర్మాణ రంగ ఉత్పత్తులకు సంబంధించిన ప్రముఖ కంపెనీలతో పాటు ఓపెన్ ప్లాట్స్, అపార్ట్మెంట్స్, విల్లాస్, స్టీల్, సిమెంట్ బిల్డింగ్ మెటీరియల్స్, ఫర్నీచర్స్ పెయింటింగ్స్ వంటి అనేక ఆధునాతన టెక్నాలజీ ఉత్పత్తులను ప్రదర్శనలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అంతేకాక సొంతింటి కల సాకారం చేసుకునే వారి సౌలభ్యం కోసం గృహ రుణాలకు సంబంధించిన ప్రముఖ బ్యాంకులు, ఆటోమొబైల్స్, ఇతర కంపెనీల ద్వారా సుమారు 57 స్టాల్స్ ఏర్పాటు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ ఎక్స్పోలో టాప్ మోడల్ కార్లు, బైకులు, వాటిపై అవగాహన కల్పించేలా ఆయా కంపెనీల వారిచే స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. అంతేకాక నిర్మాణ రంగంలో చోటు చేసుకుంటున్న సరికొత్త టెక్నాలజీ విధానాలు, నిర్మాణాలు, వినియోగ ఉత్పత్తులపై అవసరమైన వారికి అవగాహన, పరిచయ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. మూడు రోజుల పాటు ప్రతి రోజు ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు నిర్వహించే క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్పో ప్రదర్శనను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో క్రెడాయ్ కోశాధికారి కె.హరికృష్ణ, ఉపాధ్యక్షుడు ఏ.రాజేష్ బాబు, కార్యదర్శి పి.నరసింహులు, సహాయ కార్యదర్శి పి.శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.



## గురుదక్షిణామూర్తికి విశేష పూజలు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురుదక్షిణామూర్తి స్వామికి గురువారం విశేష పూజలు నిర్వహించారు. దక్షిణా మూర్తికి చందన, తైలాలు, క్షీరోధకాలతో అభిషేకాలు జరిపారు. అనంతరం విశేష పూమాలికలతో అలంకరణలు చేశారు. హారతులు ఇచ్చి నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# కాణిపాకంలో ఆశ్వవాహనంపై వరసిద్ధుని వైభవం





**ఐరాల (మేజర్ న్యూస్):** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంలో ఈనెల 27 వతే ది బుధవారం నుంచి అత్యంత వైభవంగా జరుగుతున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి వివిధ రకాల విద్యుత్ దీపాలతో వివిధ రకాల పరిమిళ పుష్పలతో అలంకరించిన. ఆశ్వవాహనం పై శ్రీ వరసిద్ధి



వినాయక స్వామి ఉత్సవ మూర్తులు ఉదయం దేవస్థానం వారిచే రాత్రి కళ్యాణోత్సవం ,సంధర్భంగా అభిషేకం ,మద్యాహ్నం మరగ దాంబిక సమేత శ్రీ మణికంటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శివపార్వతులకు భిక్షాటనకార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాత్రి వైభవంగా జరిగింది. తరువాత రాత్రి తిరుకళ్యాణము అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈమేరకు ఆలయ వరుస ఉభయదార్లు అయిన కాణిపాకం,తిరువణంపల్లి గ్రామాలకు చెందిన, వణిగ వంశస్థులు. ఉదయం స్వామివారి మూలవిరాట్ కు వివిధారకాల పరిమిళ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం ఉదయం, వరుస ఉభయదార్లు అయిన 44 బొమ్మసముద్రము, తిరువణంపల్లి, చింత మాకుల పల్లి, కారకంపల్లి, వంటి గ్రామాలకు చెందిన గోను గుంట వంశస్థులు అభిషేకం నిర్ అహించి న తరువాత భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు పంచామృతం పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆలయ గ్రామోత్సవం నిర్వహించారు. ఉభయదార్లు గర్భాలయం, అంత్రాలయం,అర్ధ మండపం, ఆణి వేటి మండపం, సుభధ మండపం వంటి ప్రదేశాలలో వివిధారకాల పరిమిళ విదేశ పుష్పాలతో,మామిడి తోరణాలతో, అరటి బొద్దెలు తో సర్వాంగ సుందరంగా అలంకరించారు. తరువాత రాత్రి వివిధారకాల పరిమిళ పుష్పాలతో,రంగు రంగుల విద్యుత్ దీపాలతో దేదివ్య మానంగా అలంకరించిన ఆశ్వ వాహనం పై సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఉత్సవ మూర్తులను ఉంచి కాణిపాకం గ్రామ పురవీధులు గుండా మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా ఉరేగుంచారు. అలాగే ఆలయ ఉభయదార్లు గ్రామోత్సవం లో కళాశాలను తీసుకొచ్చి స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ ఈవో పెంచల కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆలయ ఎఇఓలు రవీంద్ర బాబు, ఎస్వీ కృష్ణా రెడ్డి, హరిమాధవ రెడ్డి,ప్రసాద్,ధనపాల్, సూపర్ డెంట్లు,కోదండపాణి,వాసు,ప్రధాన అర్చకులు యన్. సోమశేఖర్, సహాయ అర్చకులు గణేష్ గురుకుల్,రాఘవేంద్ర ,ధర్మే శ్వర్ గురుకుల్, ఉన్నికృష్ణ,రవి, లతోపాటు వేదపండితులు ఉభయదార్లు వివిధ సూధురా ప్రాంతాల నుంచి తరలి వచ్చిన పలువురు భక్తులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## రేపు చలో విజయవాడకు తరలిరావాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో నెలకొన్న విద్యా రంగం సమస్యలు పరిష్కరించాలని సెప్టెంబర్ 6వ తేదీన చలో విజయవాడకు వేలాది మంది విద్యార్థులు తరలిరావాలని జిల్లా ఎస్ఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఎస్వీయూలో వారు పోస్టర్లను విడుదల చేశారు. విద్యార్థుల హక్కులు కోసం విజయవాడలో జరిగే నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరైన విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షకార్యదర్శులు అక్బర్, రవి, ఉపాధ్యక్షులు అశోక్ కుమార్, యూనివర్సిటీ అధ్యక్షులు నరసన్న, నాయకులు తిరుమలేష్, వాసు, షేక్షావల్లి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై గోడౌన్ లో పనిచేస్తున్న సిబ్బందికి వైద్య పరీక్షలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్ కే వి బి పేట పంచాయతీలో ఉన్న రైస్ గోడౌన్ లో చేస్తున్న సిబ్బందికి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య అధికారి ఆదేశాల మేరకు కత్తెరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కత్తిరిపల్లి పరిధిలో ఉన్నటువంటి ఆర్కే బీబీ పేట రైస్ గోడౌన్ గోడౌన్‌లో పనిచేస్తున్న సిబ్బందికి డాక్టర్ భువనేశ్వరి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. రైస్ గోడౌన్ లో పనిచేస్తున్నటువంటి హమాలి వర్కర్స్‌కి అన్ని రకాల వైద్య పరీక్షల మరియు ఈసీజీ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమానికి గోడౌన్ ఇంచార్జ్ గిరిబాబు, వైద్య సిబ్బంది పిహెచ్ఎన్ ఎంపీ హెచ్ఎస్ ఎంఎల్‌హెచ్ పి,సిబ్బంది పాల్గొన్నారు.

## కందాటి విశ్వేశ్వర్ రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇంటర్మీడియట్ నాన్ టీచింగ్ అసోసియేషన్ ఎన్నికలల్లో అధ్యక్షుడిగా రెండవసారి కందటి విశ్వేశ్వర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన కందాటి విశ్వేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాన్ టీచింగ్ అసోసియేషన్ సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేయాలన్నారు.

## డొక్కా సీతమ్మ అన్నదానం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ లో శ్రీకాళహస్తి పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 59 వ వారం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమంను పవన్ కళ్యాణ్ ఆశయాల కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి తొట్టంబేడు మండలం ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్, గంధం శ్రీను, మనీ,నవీన్, కల్లిపూడి వెంకటేష్, ముని చంద్ర, చందు, సాయి, యాసీన్ భాష, ముని కుమార్, వీర మహిళలు బత్తెమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని సేవలో సీ కే బాబు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** గణనాధునికి మాజీ ఎమ్మెల్యే సీకే బాబు ప్రత్యేక పూజలు చేశారు. నగరం లోని స్థానిక గంగనపల్లి నందు కొలువు దీరిన గణనాథుడికి గురువారం తొలిహారతి ఇచ్చి ప్రారంభించడానికి నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే సీకే బాబును ఆహ్వానించారు. ఇందులో భాగంగా తొలి పూజకు విచ్చేసిన తెదేపా నేత మాజీ ఎమ్మెల్యే సీకే బాబుకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా సికే బాబు విఘ్న గణపతికి ప్రత్యేక తొలి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు స్థానికులు, సికే బాబు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్టాండిగ్ కౌన్సిల్ న్యాయవాదిగా రమేష్ బాబు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ఏపీ హైకోర్టులో ఎస్వీయూనివర్సిటీ తరపున స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా తాళ్లూరి రమేష్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ గవర్నర్ కార్యాలయం ఉత్తర్వులు గురువారం జారీ చేశారు. ఆయన మూడేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగనున్నారు.

## 42 వేల ఇండ్లకు సోలార్ విద్యుత్ అందించడానికి కమిటీ సభ్యులు కృషి చేయాలి

### – రెస్కో సంస్థ అభివృద్ధికి కృషి – ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం విద్యుత్ సహకార సంఘం (రెస్కో) నూతన పాలకమండలి ప్రమాణస్వీకారం ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ నేతృత్వంలో గురువారం ఘనంగా నిర్వహించారు.కుప్పం పట్టణంలోని చెరువు కట్ట నుండి భారీ ర్యాలీతో వచ్చి శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సభలో నూతన పాలకమండలి సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. రెస్కో చైర్మన్ గా ప్రతాప్, వైస్ చైర్మన్ గా విశ్వనాథ్‌తో పాటు 15 మంది పాలక మండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సంద ర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ.. రెస్కో పాలకవర్గం భాధ్యతతో పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని, రైతులకు సేవలను విస్తృతంగా అందిం చాలని స్పష్టం చేశారు. రెస్కో ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని అన్నారు. మహిళలకు సైతం వివిధ పాలకవర్గాలలో చోటు ఇవ్వడంపై సీఎం చంద్రబాబుకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్,టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి కూటమి నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యాలయాలు కేంద్రంగా శ్రీకాళహస్తి పట్టణం

### – తెలుగుదేశం నేత డా.యం.ఉమేష్ రావు



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** ప్రముఖ శైవ క్షేత్రంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన శ్రీకాళహస్తిని, ప్రపంచ స్థాయి విద్యాలయాలకు కేంద్రంగా గుర్తింపు తేవడానికి బొజ్జల కుటుంబం విశేషంగా కృషి చేస్తున్నదని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు తెలిపారు. మాజీ మంత్రి, శ్రీకాళహస్తి అభివృద్ధికి బాటలు వేసిన గొప్ప దార్శనికుడు, స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి వారసునిగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తన తండ్రి ఆలోచనలకు తగ్గట్టుగా పని చేస్తున్నారని కొనియాడుతూ, వారికి భారతరత్న డా.సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటాన్ని బహూకరించి అభినందించారు. గత వైసిపి ప్రభుత్వం శిధిలం చేసిన స్కిట్ కళాశాలను తిరిగి తరగతులు నిర్వహించేందుకు తగిన మరమ్మత్తులు చేసి, మంత్రి నారా లోకేష్ సహకారంతో, చిత్తశుద్ధితో కృషి చేసిన సుధీర్ రెడ్డి విద్య విలువ తెలిసిన సరస్వతీ పుత్రుడు అని, దానికి కొనసాగింపుగా ఇప్పుడు నవోదయ విద్యాలయ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో స్థాపించడానికి కేంద్రం నుండి అనుమతులు పొందడం ద్వారా బొజ్జల కుటుంబం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని మరోసారి రుజువు చేశారని తెలిపారు. అలాగే రాబోయే రోజులలో శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన నైపుణ్యాభివృద్ధి సంస్థలను, విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయడానికి సుధీర్ రెడ్డి కృషి చేస్తారని తెలిపారు. గతంలో స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కృషితో నెలకొల్పిన జాతీయ విద్యాసంస్థలతో పాటు మరిన్ని విద్యాసంస్థలు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నెలకొల్పేందుకు ఆ ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ క్లస్టర్ గా అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సుధీర్ రెడ్డిని విన్నవించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, సీనియర్ నాయకులు లక్కమనేని మధుబాబు, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి పేట బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, ప్రొఫెషనల్ వింగ్ తిరుపతి పార్లమెంటు నాయకుడు గాజుల భగత్ తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి అధికారులు సహకరించాలి : ఎంపీపీ





**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండల అభివృద్ధికి అధికారులు సహాయ సహకారాలు అందించాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ లతబాలాజీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు అడిగిన సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. మండలంలో 5637 మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు లబ్ధి పొందారాని ఏఈఓ గాయత్రి తెలిపారు. డ్రిప్ ద్వారా రైతులకు 90% రైతులు సబ్సిడీ లబ్ధి పొందవచ్చు అన్నారు. చాలా గ్రామాలలో పిల్లలు అవగాహన రూపంతో 12 సంవత్సరాలకి గర్భవతులు కావడం చాలా బాధాకరమన్నారు. ప్రతి తల్లిదండ్రులు వారి బిడ్డలకు వివాహం చేయాలనుకుంటే 18 స్త్రీలకు పురుషులకు 21సంవత్సరాలు నిండిన తర్వాత వివాహం చేయాలని సూచించారు. అలా కాకుండా 18 లోపు వివాహం చేయాలనుకుంటే పోలీసులకు ఎంపీడీవోకు సమాచారం అందించాలని మండల వైద్య అధికారి డాక్టర్ భువనేశ్వరి అన్నారు. మండలంలో 11 ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ తల్లికి వందనం నగదు జమ అయ్యిందని, ప్రాథమిక పాఠశాల భవనంపై పెచ్చులు ఊడి పడుతుందని ఎంఈఓ మనోజ్ కుమార్ ఎంపీపీ దృష్టికి తెచ్చారు. మండలంలో మేకలు,గొర్రెలకు నష్టాల నివారణ చేపట్టడం జరిగిందని పశువైద్యాధికారి హేమ కుమార్ తెలిపారు. కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు సక్రమంగా జరుగుతున్న కూలీల తగ్గిందన్నారు. పొలాలలో పండ్ల తోటలు పెంచడానికి రైతులు ముందుకు రావాలన్నారు.మండల తహసీల్దార్ నాగరాజు మాట్లాడుతూ మండలంలో 26 రెవెన్యూ గ్రామాలల్లో రీ సర్వే 13 గ్రామాలలో పూర్తి అయ్యిందని, స్మార్ట్ కార్డు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంపీటీసీ దేశమ్మ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులు కొన్ని స్టేజిల దగ్గర నిలపకుండా వెళ్ళిపోతున్నారని సభ దృష్టికి తెచ్చారు. కేంద్ర ప్రభుత్వం నిధులు గోపిశెట్టిపల్లె, ఆర్కెవిబి పేట పంచాయతీలకు 20 లక్షల చొప్పున నిధులు మంజూరు అయ్యిందని ఎంపీడీవో చంద్రమౌళి పేర్కొన్నారు. ఎక్సైజ్ శాఖ,ఫారెస్ట్ శాఖ అధికారులు గైర్హాజరు రాకపోవడం పై సభ్యులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు డిప్యూటీ ఎంపీడీవో మధుసూదన్ ఏపిఎం కవిత ఐ సి టి ఎస్ పర్యవేక్షకులు రోజారమణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెంబేడు కాలువ ప్రక్షాళనకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శ్రీకారం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మున్సిపాలిటీ పరిధిలో చెంబెడు కాలువ పూడిక తీయుటకు 20 లక్షలతో పనులను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి భూమి పూజ కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణం అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని రాబోయే రోజులలో మరింత అభివృద్ధి పరుస్తామని ఒక కొత్త శ్రీకాళహస్తిని చూస్తారని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాదమరి మండలం జ్ఞాన సరస్వతులు వీరే



**యాదమరి, మేజర్ న్యూస్:** యాదమరి మండలం లోని కొంత మంది మహిళ ఉత్తమ టీచర్స్ గూరించి తెలియ జేస్తూన్నాం నేడు మొదట జె.హిమబిందు పి.అర్.టి.యు ఉపాధ్యయ సంఘ జిల్లా ఉపాధ్యక్షురాలు ఉన్నారు.2023లో జిల్లా ఉత్తమ టిచర్ అవార్డు కూడ పొందినారు.ఈమె విద్యార్ధులకోసం నిరంతరం కృషి చేస్తు,పాఠశాల అభివృద్ధి తోడ్పాటు తున్నారు.ఆమె సేవాలు అమోఘం అద్భుతమైనది అని పెరంట్స్ అంటుఉన్నారు.విద్యార్దులకు విద్యాసామాగ్రి అందించడంలో మొదట గుర్తువచ్చేది.ఈమె. తరువాత రేఖా రాణి మేడం పనిచేసే కోడి గుట్ట పాఠశాలలోని పిల్లలకి క్రమశిక్షణ, పరిశుభ్రత, నేర్పిస్తూ ఉంటారు.ఆమె క్రమశిక్షణకి మారుగా ఉన్నారు. 5మంది ఉన్న పాఠశాలను ఇప్పుడు15మందిని చేర్పించినారు.ప్రవేట్ వెళ్ళే 9మంది విద్యార్దులను తన ప్రభుత్వ బడికి రప్పించుకున్నారు. రేఖారాణికి బంగారుపాళ్యంలోను,యాదమరి యం.ఇ.ఓ గుర్తించి మండల స్దాయి ఉత్తమ టీచర్ అవార్డును ఇచ్చారు. ఇంకా సొంత ఖర్చులతో విద్యార్దులకు కావాలసిన విద్యాసామాగ్రని, పరిశుభ్రమైన మంచి నీటిని విద్యార్దులకు అందిస్తూ, గ్రామంలో మన్ననలను పొందుతున్నారు. ఫాతిమా ఉన్నిషా తురక వాడలో పని చేస్తున్నారు.గతంలో ఆమె రసూల్ నగర్ ఉర్దు పాఠశాలలోని చేసే వారు. 20మంది ఉన్న పాఠశాలను 70మంది విద్యార్దులను చేర్పించారు. ప్రస్తుత తుతక వాడపాఠశాల 18 మంది ఉన్న విద్యార్దులు ప్రస్తుతం47 మంది ఉన్నారు. ఫాతిమా పి.ఆర్.టి.యు ఉపాద్యయ సంఘ మండల మహిళ కార్యదర్శి గాకూడ ఉన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయినిగా హేమలతా శ్రీ



**పుంగనూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయినిగా పుంగనూరు పట్టణానికి చెందిన హేమలత శ్రీ ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో పేర్కొంది. పుంగనూరు పురపాలక సంఘం ఉపాధ్యాయినిగా స్థానిక రాంనగర్ మున్సిపల్ పాఠశాలలో పనిచేస్తున్న హేమలత శ్రీ విధి నిర్వహణపట్ల అంకితభావంతో పని చేయడంతో ఆమెకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు దక్కినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆమె విజయవాడలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా సత్కరింపబడి అవార్డు అందుకోనున్నారు. నూతన విద్యా విధానంలో విద్యార్థులకు బోధనలో మెలకువలతో పాటు ఆమె దైనందిన జీవితంలో ఉత్తమ కవయిత్రిగా కూడా రాణిస్తున్నారు. గజల్ సాహిత్య రంగంలో ఆమె ఇటీవల మంచు పూలు గజల్ సంకలనాన్ని కూడా తీసుకువచ్చారు. హేమలత శ్రీ కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు లభించడం పట్ల మున్సిపల్ చైర్మన్ అలీం బాషా, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల విద్యాశాఖ అధికారి తో పాటు పుంగనూరు రచయితల సంఘం అధ్యక్షుడు నాగరాజ పరాంకుశ,ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రాజు, సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయులు వీరే







**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ వృత్తిలో నేడు ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులు గా అవార్డు గ్రహీతులుగా మండలంలో నుండి ఐదు మంది ఉపాధ్యాయులు ఎంపిక అయ్యారని మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఎంఈఓ-2 మించల శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మండల పరిషత్ ఫౌండేషన్ పాఠశాల ముమ్మారెడ్డి గుంట నందు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న టి. విజయ్ కుమార్,మండల పరిషత్ ఫౌండేషన్ పాఠశాల అర్ధమాల నందు ఉపాధ్యాయులు గా విదులు నిర్వహిస్తున్న పిచ్చుక సుధీర్,మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల చెంబేడు నందు ఉపాధ్యాయురాలు గా విధులు నిర్వహిస్తున్న ఓ జగదాంబ, మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల పుల్లూరు నందు ఉపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్న బి. జగన్నాద్,మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల కలవకూరు నందు ఉపాధ్యారాలు గా విధులు నిర్వహిస్తున్న బి. మాధవి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయ్యారని వారు తెలియచేసారు. ఉత్తమ ఉపాధ్యాయులగా ఎంపికైన వారందరికి విద్యాశాఖ తరుపున ప్రత్యేకంగా అభినంధనలు తెలియచేసారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ వద్ద ప్రతిరోజు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాయల్ చెరువు, లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్, కోశాధికారి గౌతమ్ రాజు, ఉప కోశాధికారి చిరంజీవి రెడ్డి భక్తులు కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సహకార సంఘం అధ్యక్షుడు గా ప్రమాణ స్వీకారం చేసిన నిరంజన్ రెడ్డి.

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్ :** ఎస్ఆర్ పురం మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షునిగా కామసాని నిరంజన్ రెడ్డి గురువారం పేద పండితులచే పూజలు నిర్వహించి పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవిని కట్టబెట్టిన గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ కు నేను రుణపడి ఉంటాను అని ఆయన తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉండి వారి కావలసిన రుణాలను సకాలంలో వారికి అందించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు జిల్లా కార్యదర్శి రాజశేఖర్ నాయుడు పాల్గొని ఆయనకు దృశ్యాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి తో పాటు సొసైటీ డైరెక్టర్లైన హేమాద్రి యాదవ్, నాగరాజు ను కూడా సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు ఆనంద నాయుడు మాజీ సర్పంచ్ బుజ్జి నాయుడు, మండల యువత ప్రధాన కార్యదర్శి బాబు, గుండయ్య, సురేష్ ,దొరసాని నాయుడు, మాజీ సర్పంచ్ మోహన్ నాయుడు, జలేంద్రనాయుడు, యూనిట్ ఇన్చార్జ్ మాధవ నాయుడు, బ్రహ్మయ్య నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్ నాయుడు, సుబ్రహ్మణ్యం రెడ్డి, సోమేశ్వరరెడ్డి, చిన్న బరాజు, నాగరాజు అప్పలరాజు, ఢిల్లీ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులు నిందితునికి ఐదేళ్లు జైలు శిక్ష



వెదురుకుప్పం, మేజర్ న్యూస్: ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులో నిందితునికి ఐదు సంవత్సరాలు జైలు శిక్ష మూడు లక్షలు జరిమానా విధిస్తూ తిరుపతి స్పెషల్ రెడ్ శాండిల్ కోర్టు జడ్జి నరసింహమూర్తి విధించినట్లు వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు. 2018 జూన్ 4వ తేదీ రాత్రి 11:30 గంటల ప్రాంతంలో వెదురుకుప్పం పోలీస్ స్టేషన్ ఎస్ఐ రామకృష్ణ తమ సిబ్బందితో కలిసి పచ్చికాపలం-తిరుపతి రోడ్డులో వాహనాలు తనిఖీలు చేపట్టారు. అదే రోజు అర్ధరాత్రి 1:30 గంటల ప్రాంతంలో అటుగా వెళుతున్న రెండు బొలెరో వాహనాలు పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్నారని గమనించి వాహనాలను వదిలి పారిపోయే సమయంలో వెదురుకుప్పం ఎస్సై మరియు సిబ్బంది వారిని పట్టుకోవడానికి ప్రయత్నించగా నిందితుడు మహేంద్రను పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. రెండు వాహనాలను తనిఖీ చేయగా అందులో ఎర్రచందనం దొంగలు ఉన్నట్లు వాటిని అక్రమ రవాణా చేస్తున్నట్లు గుర్తించి రెండు వాహనాలను మరియు 135 ఎర్రచందనం దొంగలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోలీసులకు పట్టుబడిన ముద్దాయి మహేంద్రను విచారించగా అతను స్వచ్ఛందంగా అక్రమ రవాణా చేస్తున్నట్లు ఒప్పుకొని, ఈ అక్రమ రవాణా వెనుక మురళి శేఖర్, వెలన్, భాస్కర్, వెంకటేష్, దేవకుమార్ ఉన్నారని చెప్పారు. వీరు తమ వ్యాపారంలో భాగంగా తిరుపతి శేషాచలం అటవీ ప్రదేశాల నుండి ఎర్రచందనం చెట్లను కోసి అక్రమ రవాణా చేస్తున్నట్లు వెల్లడించాడు. మురళి శేఖర్ ఆదేశాల మేరకు మహేంద్ర, మరియు భాస్కర్ కలిసి తిరుపతి తుడా కోటర్స్ సమీపంలోని పొదల దగ్గర నిలిపి ఉంచిన రెండు బొలెరో వాహనాలను తీసుకొని వాటిని చెన్నై సమీపంలోని తిరువల్లూరు జిల్లా గుమ్మడిపూడి తాలూకా, బూదూర్ గ్రామంలోని దేవకుమార్ గోదాంలోకి తరలించమని ఆదేశించాడని తెలిపారు. విచారణ అనంతరం ముద్దాయి చూపిన ప్రదేశం ప్రకారం తమిళనాడులోని బుధూరు ప్రాంతంలో గోదాములో మురళి శేఖర్ మరియు వెంకటేశులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోలీసులు మొత్తం 135 ఎర్రచందనం దొంగలు, రెండు బొలెరో వాహనాలను ఫారెస్ట్ బీట్ ఆఫీసులకు అప్పగించి వెదురుకుప్పం ఎస్సై, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ నుండి ప్రాసిక్యూషన్ అనుమతులు పొంది ఏ వన్ మురళి శేఖర్, ఏ3 మహేంద్ర, ఏ 5 వెంకటేష్ లు నిందితులను కోర్టులో రిమాండ్ చేసి జ్యుడీషియల్ కస్టడీలో ఉంచారు. ఎ2 వేలన్ ఏ4 భాస్కర్, ఏ6 దేవకుమార్ పరారీలో ఉండగా, వారు పట్టుబడితే వారిపై సప్లమెంటరీ ఛార్జ్ సీట్ దాఖలా చేస్తామని దర్యాప్తు అధికారులు పేర్కొని, తదుపరి దర్యాప్తు పూర్తి చేసి చార్జి సీట్లను దాఖలా చేయడమైనది. దర్యాప్తునంతరం ముద్దాయి మహేంద్ర ను దోషిగా తెలుస్తూ ఈరోజు అనగా గురువారం తిరుపతి ప్రత్యేక ఎర్రచందనం కేసుల న్యాయస్థానం జడ్జి నరసింహమూర్తి ముద్దాయికి ఐదు సంవత్సరాలు జైలు శిక్ష , మూడు లక్షలు జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

## క్యాబినెట్ సమావేశంలో శెట్టిపల్లి భూ సమస్య పరిష్కరించడం హర్షణీయం

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు**



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** గురువారం వెలగపూడి సచివాలయంలో జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని శెట్టిపల్లి భూముల విషయంపై పరిష్కారం చూపాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సిపిఎం నగర కమిటీ సమావేశం గురువారం స్థానిక యశోద నగర్ లోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నాగరాజు మాట్లాడుతూ..శెట్టిపల్లి భూ సమస్య గత ఏడు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్నటువంటి సమస్య అన్నారు.అన్ సెటిల్మెంట్ గ్రామం కాబట్టి నీకు భూమిపై హక్కు కావాలంటే ల్యాండ్ పూలింగ్ చేయాలని 2015లో రిజిస్ట్రేషన్ బ్యాన్ చేశారు.అప్పటినుంచి దశాబ్ద కాలంగా బాధితులు ఎమ్మార్వో,ఆర్డీవో, కలెక్టర్, తుడా కార్యాలయాల వద్దకు కాళ్లు అరిగేలాగా ప్రదక్షిణలు చేశారని వాపోయారు.ఈ సమస్య పరిష్కారం కావాలని మంత్రులను,ముఖ్యమంత్రులను, ప్రజాప్రతినిధులను, అధికారులను అనేక సందర్భాలలో కలిసి చర్చించి సమస్యను వివరించినా..దశాబ్ద కాలం పాటు తాత్సారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం ఇప్పటికైనా రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిందని, శెట్టిపల్లి భూ సమస్య పరిష్కారం కావడం సంతోషకరమైన విషయమన్నారు. జిల్లా కలెక్టర్‌ని అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో వెళ్లి కలిసి సమస్య తీవ్రత గురించి చర్చించడం జిల్లా కలెక్టర్ ఈ సమస్య పట్ల సానుకూలంగా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగింది. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి. సుబ్రమణ్యం,సిపిఎం నగర కార్యదర్శి కే.వేణుగోపాల్,నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.మాధవ్, పి.చిన్న,నగర కమిటీ సభ్యులు ఆర్. మల్లికార్జునరావు, ఎం.జయంతి, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వృత్తులకు మూలాధారం ఉపాధ్యాయ వృత్తి: నాధముని రెడ్డి



**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** ప్రపంచంలో ఏ వృత్తిలో రాణించాలన్నా ఉపాధ్యాయులే మూలమని ఉపాధ్యాయ వృత్తే ఆధారమని డీ.ఎం.పురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాథముని రెడ్డి పేర్కొన్నారు.గురువారం పాఠశాల ఆవరణలో ముందస్తుగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం భారత మాజీ రాష్ట్రపతి గొప్పతత్వవేత్త జయంతి గణంగా నిర్వహించారు.నగరి ఎం.ఈ.ఓ నమశ్శివాయ, రిటైర్డ్ ఉపాధ్యాయులు సోమసుందరం పిళ్ళై ,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ త్యాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయుల గొప్పతనం మరియు సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత చరిత్రను గురించి వివరించారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సాధారణ ఉపాధ్యాయుడిగా ఉండి భారత ప్రథమ పౌరునిగా ఎదిగిన విధానాన్ని విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బొజ్జా రాములు వివరించారు.విద్యార్థులు ఒక్కో పీరియడ్ లో ఒక్కో సబ్జెక్ట్ ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విధానం ఆకట్టుకుంది.విద్యార్థులు రాధాకృష్ణన్ చిత్రపటాన్ని రంగులతో పూలతో అలరించి, హ్యాపీ టీచర్స్ డే అంటూ ఆంగ్ల అక్షరక్రమం లో కొవ్వుతులు వెలిగించి నివాళి అర్పించిన విధానం ఆకట్టుకుంది.కార్యక్రమం లో నగరి ఎం.ఈ.ఓ నమః శివాయ,పాఠశాల హెచ్.ఎం నాథముని రెడ్డి, సోమసుందరం పిళ్ళై,సరస్వతి,మాలతి, కలై వాణి,బొజ్జా రాము, డిల్లిబాబు ,వ్యాయమ సంచాలకులు కిషోర్ కుమార్,రాములు,రంజిత్ కుమార్ సి.ఆర్పి కార్తీక్ లను దుశ్శాలువా పూలమాలతో కమిటీ చైర్మన్ త్యాగరాజు,కమిటీ సభ్యులు గనంగా సన్మానించారు.

## కుంభాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే థామస్

**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం డికె మర్రిపల్లి లో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ మహా కుంభాభిషేకం గురువారం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి జీడి నెల్లూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా



ఎమ్మెల్యే థామస్ కు మర్రిపల్లి గ్రామస్తులు మేళ తాళాలతో మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు అనంతరం స్వామి అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు ఈ కార్యక్రమానికి నవీన్ మహేశ్వరి దంపతులు ఉబయదారులుగా వ్యవహరించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు నరేష్, బాబు, ప్రకాష్ ,కోటేశ్వరరావు, పెరుమాళ్, బలగాల బాబు నాయుడు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.